# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 3 , నవంబర్, 2022 16 పేజీలు


## ఎస్సీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల నమోదు ప్రక్రియ పూర్తి చేయాలి



ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య 16లో..

### రియల్ దందాలో
# మాజీల జోరు



- భూకబ్జాల్లో మితిమీరి పాతున్న మాజీ రౌడి షీటర్లు
- నేర చరిత్ర తోడుగా అధికార అండదండలతో బెదిరింపులు
- గ్రేటర్లో అనుచరుల నీడలో ల్యాండ్ సెటిల్ మెంట్లు
- తూ తూ మంత్రంగా కౌన్సిలింగ్ చేస్తేన్న పోలీసులు
- భయబ్రాంతులకు గురౌతున్న సామాన్య ప్రజానీకం

2 లో..

వరంగల్ క్రైమ్ , ప్రభాతవార్త: గ్రేటర్ వరంగల్ పరిధిలో ఇంతింతై రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఎదుగుతున్న మాజీలు, రౌడిషీటర్లు, కార్పోరేటర్లు సంఘ విద్రోహులుగా మారుతున్నారు. అధికార పార్టీ వత్తిళ్లకు, అండదండలకు నగర పోలీసులు మౌన ముద్ర వహిస్తున్నారు. ప్రారంభ దశలో ఉన్నప్పుడే ఓంచాల్సన పోలీసులు చూసి చూడనట్టు ఉండే సరికి వారు ముదిరి పోతున్నారు. ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ సామాన్యులతో పాటు భూకబ్జా దారులను కూడా సుతి మెత్తగా మందలించడంతో కుదురుకునే పరిస్థితి దాటేసి పేట్రేగిపోతున్నారు. ఆదిలోనే తుంచాల్సిన కలుపు మెక్కలను అంతకంతకూ పెంచి పోషిస్తూ బలమైన శక్తిగా మారుస్తున్నారు.

### అప్పుల భారంలో
# సర్పంచులు




2 లో..

- బిల్లులు అందక అవస్థలు
- నిధులు లేక నీరసిస్తున్న పంచాయతీలు
- పారిశుద్ధ్య పనులు నిలిపివేసిన కార్మికులు

ప్రబాతవార్త ప్రతినిధి వరంగల్ :
నిధులు లేక గ్రామపంచాయతీల పరిశుద్ధ్య పనులకు ఇబ్బందులుగా మారాయి. గత ఐదారు నెలలుగా బిల్లులు రాక సర్పంచులు పారిశుద్ధ్య పనులు చేయించలేక అవస్థలు పడుతున్నారు. గతంలో పల్లె ప్రగతి పథకంలో చేసిన వైకుంఠదామాలు, నర్సరీలకు బిల్లులు రాక ప్రతినెల మంజూరుచేసే ఆర్థిక సంఘం నిధులు అందుబాటులో లేకపోవడం పల్లె ప్రగతిపై ప్రభావం చూపుతుంది.

### దివ్యాంగులకు సదరం క్యాంపు
# సేవలు మెరుగుపర్చాలి



16లో..

అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

మహబూబాబాద్, ప్రభాతవార్త : దివ్యాంగులు ఇబ్బందులు పడకుండా సదరం క్యాంపుల సేవలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ చాంబర్‌లో సదరం క్యాంపుల నిర్వహణపై వైద్యులతో, అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సదరం క్యాంపులు ఇకపై ప్రణాళికా బద్ధంగా జరగాలన్నారు.

### ఎలుగుబంటి దాడిలో
# రైతుకు తీవ్రగాయాలు

- బాదితున్ని ఆసుపత్రికి తరలింపు
- భయాందోళనలో సమీప గ్రామాల రైతులు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన అధికారులు





2లో..

నల్లబెల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త : అడవి జంతువు దాడిలో ఓ గిరిజన రైతు తలకు తీవ్ర గాయాలైన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మూడు చెక్కలపల్లి గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. సమీప రైతుల కథనం ప్రకారం మూడు చెక్కలపల్లి గ్రామానికి చెందిన సపావట్ కేవ్లా అనే రైతు రోజువారిగానే తన వరి పొలం, పత్తి చేనును పరిశీలించేందుకు బుధవారం ఉదయం వెల్లగా అడవి జంతువు ఆ రైతు తలపై తీవ్ర గాయాలు చేసింది.

# ఎలుగుబంటి దాడిలో రైతుకు తీవ్రగాయాలు

ఇది గమనించిన సమీప రైతులతో పాటు సంబందిత అటవీ బీట్ ఆఫీసర్ మంగిలాల్ వెంటనే నర్సంపేట ఏరియాకు తరలించారు. అప్పటికే ఆ రైతు పరిస్థితి విషమంగా ఉంటంతో వరంగల్‌లో ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన అధికారులు**

విషయం తెలుసుకున్న అటవీశాఖ బీట్ అధికారి రమేష్ హుతాహుతిన సంఘటన స్థలానికి చేరుకొని అటవీ జంతువు జాడలను గుర్తించారు. ముందుగా స్థానికులతో పాటు బాదితుడు అడవిపందిగా పేర్కొనడంతో గుర్తులు గమణించిన అటవి శాఖాధికారులు అటవి పంది కాదని ఎలుగుబంటిగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీట్ ఆఫీసర్ రమేష్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎలుగుబంటి సంచరిస్తుందని వ్యవసాయ పనులకు వెళ్లే రైతులతో పాటు సమీప అడవులకు వెళ్లే వ్యక్తులు అతి జాగ్రత్తగా ఉండాలని అదేవిధంగా ఆయా ప్రాంతాలకు వెళ్లే వారు గుంపులు గుంపులుగా వెళ్లాలి తప్ప ఒంటరిగా వెళ్లవద్దని ఆయన సూచించారు. మొత్తానికి ఎలుగుబంటా, అడవిపందా అనే సందిగ్ధతకు తెరపడింది. ఇదిలా ఉండగా ఆ బాదిత రైతును హుతాహుతిన ఆసుపత్రికి తరలించిన బీట్ ఆఫీసర్ మంగిలాల్‌ను గ్రామస్తులతో పాటు అటవీశాఖాధికారులు అభినందించారు. ఇప్పటి వరకు బాదిత గిరిజన రైతు పరిస్థితి తీవ్ర రక్తస్రావం జరిగి విషమంగా ఉందని వైద్యులు పేర్కొన్నారు.

**భయాందోళనలో సమీప గ్రామాల రైతులు....**

మూడుచెక్కల పల్లె గ్రామ గిరిజన రైతుపై ఎలుగుబంటి దాడి చేసిందన్న సంఘటన మండలంలోని అన్ని గ్రామాలకు దావణంలా వ్యాపించడంతో మూడు చెక్కలపల్లి సమీప గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నట్లు తెలిసింది.

# వికలాంగుల స్థలాన్ని కబ్జా చేస్తే సహించేది లేదు

## నవతెలంగాణ వికలింగుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అజీమ్



**వరంగల్ నవంబర్ 02(ప్రభాతవార్త):** ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం కేటాయించిన హస్టల్ స్థలాన్ని కబ్జా చేయడానికి కొందరు స్థానిక నాయకులు ప్రయత్నిస్తున్నారని అట్టి చర్యలను సహించేది లేదని నవ తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి.అజీమ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హన్మకొండ కలెక్టరేట్ ఎదురు రెడ్ క్రాస్ భవన్ వెనక వైపు గలవికలాంగుల హస్టల్ సమీపంలో గల ఖాళీ స్థలాన్ని కొందరు స్థానిక అధికార పార్టీ నేతలు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తూ కందకం తీసి నిర్మాణ పనులు చేస్తున్నట్లు కనిపిస్తుందని ఇలాంటి చర్యలను సహించేది లేదని వికలాంగుల సంక్షేమం కోరి ప్రభుత్వం స్థలాన్ని కేటాయిస్తే అన్యాయంగా కబ్జాకు పాల్పడడం సరైన పద్ధతి కాదని దీని వెనక ఎవరు ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ విషయం పై గురువారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి అన్ని వివరాలు వెల్లడించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# క్రీడాకారునికి ఆర్థిక సహాయం చేసిన మంజులక్క



**భీమదేవరపల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త**

ముల్కనూర్ గ్రామానికి చెందిన కిక్ బాక్సింగ్ క్రీడాకారునికి మంజులక్క ఆర్థిక సహాయం అందజేశారు. బుధవారం సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులక్క ఆదేశాల మేరకు మంజులక్క యువసేన సభ్యులు తెలంగాణ కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ నుంచి సెలెక్ట్ అయి ఢిల్లీలో జరిగే ఇంటర్నేషనల్ కిక్‌బాక్సింగ్ పోటీలకు ముల్కనూర్ గ్రామానికి చెందిన సిరిగిరి సాంబశివుడికి మంజులక్క యువసేన సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంజులక్క యువసేన సభ్యులు దొడ్ల శ్రీధర్ రెడ్డి, సాయి, శ్రీనివాస్ యాదవ్ సిరిగిరి సాంబశివుడికుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బస్ సర్వీస్‌ను ప్రారంభించిన ఎంపిపి

**మల్హర్ రావు, నవంబర్ 02, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత బస్ సౌకర్యంను మంధని రోహిణి డిగ్రీ కాలేజి యాజమాన్యం ఉచిత బస్ సౌకర్యంను కల్పించగా బుధవారం ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, కాలేజి కరస్పాండెంట్ రేపాల రోహిత్ జండా ఊపి బస్ సర్వీస్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజు, ఉదయ్, బొబ్బిలి రాజు, మేనం సతీష్ పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన వ్యక్తిని ఉరితీయాలి



**భీమదేవరపల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహం పై దాడిని నిరసిస్తూ దళిత సంఘ నాయకులు ధర్నా చేపట్టారు. బుధవారం ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ధర్నా అనంతరం దళిత సంఘ నాయకులు మాట్లాడుతు గద్వేల్ జిల్లాలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహంపై అగ్రవర్ణ కులస్థులు దాడిచేసి కూల్చడం అమానుషమని దాడి చేసిన వ్యక్తిని బహిరంగంగా వెంటనే ఉరితీయాలని డిమాండ్ చేశారు.

భారతదేశంలోనే మరోసారి దళితులపై అంబేద్కర్ విగ్రహాలపై దాడి చేయకుండా శిక్షించాలని లేనియెడల దేశవ్యాప్తంగా రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులైన రేణిగుంట బిక్షపతి చెప్యాల ప్రకాష్ పచ్చునూరి కరునాకర్ అంబాల చక్రపాణి అంబాల రాజు కొమ్ముల బాబు చల్లూరి భాస్కర్ మాడుగుల వీరస్వామి గడిపే వీరస్వామి దళిత నాయకులు పాల్గొన్నారు.

# అమరుల ఆశయాల సాధనకై పోరాడుదాం



**గార్ల,నవంబర్2 ప్రభాతవార్త:**

సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి ఆవిర్భావం నుండి భూమికోసం, భుక్తికోసం సాగుతున్న విప్లవోద్యమంలో ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను మరవకుండా వారి ఆశయాల సాధనకోసం ఐక్యంగా పోరాడుదామని న్యూడెమక్రసి మండల కార్యదర్శి జి.సక్రు పిలుపునిచ్చారు. అమరవీరుల వారోత్స వాలలో భాగంగా బుధవారం మండల పరిధి సత్యనారాయణపురం గ్రామంలో అమరవీరులు పథముడి సత్యం, రావివెంకటస్వామి, పాలెపు భద్రయ్య స్థూపాలపై పార్టి జెండాలను ఆవిష్కరించి సంస్మరణ సభ నిర్వహించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు మడమతిప్పని పోరాటాలు చేసి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని, తమ నిండుప్రాణాలను కోల్పోయిన అమరుల త్యాగాలను వెలకట్టలేమని త్యాగాలను మరిచిపోకుండా వారిపోరాట స్ఫూర్తితో ప్రతిఘటన విప్లవోద్యమాలలో ముందుకు సాగినవాడే వారికి మనమిచ్చే నిజమైన నివాళ్ళన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు రావిశ్రీను, శారధ, పాలెపు వెంకటేశ్వర్లు, నాగేశ్వరావు, సుధాకర్, రాధా, దేవల, తదతరులున్నారు.

# రియల్ దందాలో మాజీల జోరు

(మొదటి పేజీ తరువాయి..)

కొందరు అధికారులు ఫోటోల కోసం కఠినంగా వ్యవహరిస్తున్నట్టు నటిస్తూ తెర వెనుక అసలు తతంగం నడుపుతున్నారు. సామాన్య ప్రజానీకంపై వికటట్టాహాసం చేస్తూ మాజీలు, రౌడీషీటర్లు మాజీ కార్పోరేటర్లు చెలరేగిపోతున్నారు. చేయ్యని తప్పులకు చెలరేగి పోయిన సందర్భాలు, తప్పు చేసినట్టు తేలినా తప్పించుకునే అవకాశాలు కల్పించిన ఘటనలు ఈ మధ్య కాలంలో కోకొల్లలు. రేషన్, గుట్కా, నల్లబెల్లం దందా చేసే వారిపై ఉక్కుపాదం మోపి శాంతి భద్రతలను పరిరక్షిస్తు, రియల్ ఎస్టేట్ దందాలో సంఘ విద్రోహులపై మాత్రం అతిప్రేమ ప్రదర్శిసున్నారు. పకడ్బందీగా చర్యలతో లా అండ్ ఆర్డర్ ను అదుపు చేయాల్సిన వారే, కట్టుతప్పుతూ వదిలేస్తున్నారని నగరంలో ఆరోపనలు వినిపిస్తున్నాయి.

**ఖద్దర్ చొక్కా రౌడి షీటర్లు:**

గతంలో రౌడిషీటర్లు మద్య సేవించి అక్కడక్కడ గొడవలు సృష్టించి అర్ధ రాత్రులు భయానక వాతావరణం సృష్టించేవారు. గత కొన్ని ఎళ్లుగా పంథా మార్చుకుని రాజకీయ రంగు పూసుకుని ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీకి కొమ్ముకాస్తు భూకబ్జాలు, సెటిల్ మెంట్లు చేస్తున్నారని. నగరంలో వినిపిస్తుంది. నగరంలోని అన్నీ పంచాయితీల్లో వైట్ షర్ట్ వేసుకుని కొన్ని పోలీస్ స్టేషన్లలో పైరవీలు చేసే సరికి కాలనీల్లో ప్రజలు అభద్రతా భావానికి లోనౌతున్నారని ఆరోపణలు ఉన్నాయి. గ్యాంగులు మేంటైన్ చేయడం అధికార పార్టీ కార్యకాలాపాల్లో యువకులతో హంగామా చేయడంతో ప్రజా ప్రతినిధులు చేయూతను ఇవ్వడంతో మరింత రెచ్చిపోతున్నారు. నగరంలోని పోలీస్ స్టేషన్లలో అధికారులు మారిన ప్రతి సారి రౌడి షీట్ రికార్డ్ ఉన్నా కౌన్సెలింగ్‌కు రాకపోవడం కనిపిస్తూనే ఉంది.

**సెటిల్‌మెంట్లల్లో మాజీ కార్పోరేటర్లు:**

నగరంలో ఎక్కడ చూసినా ల్యాండ్ కబ్జాల్లో తాజా, మాజీ కార్పోరేటర్లు, కార్పోరేటర్ల భర్తలే కనిపిసున్నారు. అధికారం చేతుల్లో ఉండడం అధికార పార్టీ అండదండలు ఉడడంతో ఏప్రభుత్వ కార్యాలయాల్లో చూసినా వీరిదే ఇష్టా రాజ్యం సాగుతోందని బాధితులు ఆరోపిస్తున్నారు. ఖాళీగా ఉన్న రోడ్డు అయినా ఇంటి స్థలమైన కబ్జాలు చేయడం భయ భ్రాంతులకు గురి చేయడం ప్రస్తుతం నగరంలో సర్వ సాధారణ అయిపోయింది. సామాన్యుడు లేదా ఉద్యోగస్తుడు ఖాళీ స్థలం కొనుక్కొని ఇల్లు కట్టుకోవాలంటేనే భయపడే పరిస్థితులు కలిగిస్తున్నారు. నగరంలో కొన్ని చోట్ల రౌడి మూకలను పెంచి పోషిస్తూ ఎక్కడ నిర్మాణం జరిగినా, ఖాళీ స్థలం కనిపించినా ఆటంకాలు కలిపించడం, నకిలీ పత్రాలు సృష్టించి బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇలాంటి నగర విద్రోహ శక్తులకు అధికారికంగా కట్టడి చేమకపోతే నగరంలో సామాన్య ప్రజానీకం మనుగడ ప్రశ్నార్ధకంగా మారే ప్రమాదం ఉందని మేధావులు, సామాజిక వేత్తలు అనుభవజ్ఞులు హెచ్చరిస్తున్నారు.

# అప్పుల భారంలో సర్పంచులు

(మొదటి పేజీ తరువాయి..)

ఇదికాక గ్రామాల్లో ప్రజలు డెంగ్యూ,మలేరియా, రోగాల బారినపడే ప్రమాదం ఎదురవుతుంది.కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను ఖర్చులో పారదర్శకత పాటించేలా నేరుగా పంచాయితీ ఖాతాల్లోకి జమ చేయాలని చర్యలకు పూనుకుంది.ఆ ప్రకారం పంచాయితీలకు ప్రత్యేక బ్యాంకు ఖాతాలు తీశారు.ఐదారు నెలలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి డబ్బులు జమ కాకపోవడంతో గ్రామాల సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కార్మికులకు అందజేసే జీతాలు పంపిణీ చేయలేని పరిస్థితిలో గ్రామాల సర్పంచులు ఏం చేయలేని పరిస్థితిలో ఉన్నారు. అదేవిధంగా గ్రామాల్లో వీధి దీపాల మరమ్మతులు, మురికి కాలువల శుభ్రత, ట్రాక్టర్ నిర్వహణలో డీజిల్‌కు ప్రతినెల కట్టే ట్రాక్టర్ కిస్తీలకు,డ్రైవర్లకు హెల్పర్లకు,వీరి జీతభత్యం నిర్వహణ భారంగా సర్పంచులకు తలభారంగా మారింది. అదేవిధంగా చిన్న గ్రామపంచాయితీల్లో నిధులు లేక దయనీయంగా మారింది. చిన్న గ్రామ పంచాయితీలకు ప్రభుత్వం మంజూరు చేసే నిధులతో పాలన చేస్తుండగా,మరి ఇతర మార్గాలతో నిధులు వచ్చే పరిస్థితి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నాయకులు,అధికారులు స్పందించి తక్షణమే రావలసిన పెండింగ్‌లో ఉన్న బిల్లుల్లో వచ్చే విధంగా కృషి చేయాలని మండలంలో,గ్రామాల సర్పంచులు వేడుకుంటున్నారు.

# ఓటమి భయంతోనే దాడులు

**బచ్చన్నపేట,నవంబరు2, ప్రభాతవార్త:**

మునుగోడు టీఆర్ఎస్ ఓటమి భయంతోనే బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ కాన్వాయ్‌పై టీఆర్ఎస్ నాయకులు భౌతికదాడులు చేశారని బీజేపీ మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి అన్నారు. బుధవారం బచ్చన్నపేట మండలకేంద్రంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ఎన్నికుట్రలు చేసినా మునుగోడులో బీజేపీ గెలుస్తుందనా న్నరు. తెరాస నాయకులు, కార్యకర్తలు పక్కా ప్రణాళికతో ఈటెలపై దాడి చేశారన్నారు. ప్రజాదారణ ఉన్న బలహీన వర్గానికి చెందిన నాయకుడు రాజేందర్‌పై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, మండల ఉపాధ్యక్షులు చిమ్ముల నరేందర్‌రెడ్డి, నగేష్, చంద్రమౌళి పాల్గొన్నారు.

# అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని పారదర్శకంగానే నిధులు కెటాయింపు

**-విలేకర్ల సమావేశంలో ఎంపిపి శివాజీచౌహన్**

**-కుముక్కై నిధులను ప్రక్కతోవ పట్టిస్తున్నట్లు ఆరోపణలు అవాస్తవం**

**-మెజార్టి సభ్యుల ఆమోదం మేరకే నిధుల కెటాయింపు**

*గార్ల, నవంబర్2 ప్రభాతవార్త:*

మండల అభివృద్ధి కోసం మండల పరిషత్‌కు ప్రభుత్వం విడుదల చేసిన 21లక్షల రూపాయల నిధులను మెజార్టి ఎంపిటిసిల ఆమోదం మేరకే మండల పరిధి ఎంపిటిసిలకు నిధుల కెటాయింపు తీర్మాణం చేయడం జరిగిందని, ఇందులో పటువంటి పక్షపాతం, ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడంగాని జరగలేదని, కుమ్ముకై నిధులను ప్రక్కతోవ పట్టిస్తున్నారని చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని, నిధుల దుర్వినియోగం చేస్తే నిరూపించాలని ప్రతిష్టను దిగజార్చే విధంగా ఆరోపణలు చేయడం సబబుకాదని ఎంపిపి మూడ్ శివాజీచౌహన్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్,తో కలిసి మాట్లాడారు. ప్రభుత్వం విడుదల చేసిన నిధుల కెటాయింపులో ఎంపిటిసిల అందరికి సమాచారం అందించడం జరిగిందని, స్వంత పనుల దృష్ట్యా హాజరుకాని సభ్యులతో ఫోన్‌లో సంభాషించి సూచనలు, సలహలు తీసుకొని ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మెజార్టి సభ్యుల సమ్మతి మేరకు నిధులను కెటాయింపు తీర్మాణం చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రేస్ పార్టి, అధికారపార్టి ఎంపిటిసిలు ఆమోదం తెలపడం జరిగిందని, సమాచారం ఇవ్వలేదని నిధులను పక్కత్రోవ పట్టిస్తున్నారని మండలంలో మండల అభివృద్ది కోసం నిజాయితీగా ఎనలేని



సేవలందిస్తున్న నాపై అసత్య ఆరోపణలకు పాల్పడటం సరికాదన్నారు. వాస్తవ అవాస్తవాలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని గిట్టని వారితో కలిసి అప్రతిష్ట పాలుచేసే విధంగా ఆరోపణలు చేస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరుగుతుందని ఆయన సూచించారు. ఈసమావేశంలో వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ ఆయన వెంట ఉన్నారు.

## బావిలో పడి రైతు కూలి మృతి

*రేగొండ, నవంబర్ 02, ప్రభాతవార్త*



కాలుజారి వ్యవసాయ భూమిలో పడి రైతు కూలి మృతి చెందిన సంఘటన రేగొండ మండలంలోని విజయ్యపల్లి గ్రామంలో బుధవారం జరిగింది. తనకు గల రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో మోటార్‌ను జరిపేందుకు వెళ్లిన జక్కుల శ్రీనాధ్ (25) ప్రమాద వశాత్తు కాలుజారి పడిపోయి చని పోయాడు. మృతుని భార్య మానస, తల్లీతండ్రీ మదునమ్మ, తిరుపతి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. కాగా మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## అక్రమ టేకు కలప పట్టివేత

*కాటారం, నవంబర్ 2, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని జాదరావుపేట నుండి అక్రమంగా తరలిస్తున్న టేకు కలప తరలిస్తుండా డిఎఫ్ఓ సమాచారం మేరకు మహదేవపూర్ ఎఫ్‌డిఓ వజ్రారెడ్డి ఆధ్వర్యంలో డిసిఎం వాహనంలో తరలిస్తున్న సుమారు రూ.3లక్షల విలువ చేసే అక్రమ టేకు కలపను స్వాధీన పర్చుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈదాడుల్లో కాటారం ఇంచార్జ్ ఎఫ్ఆర్ఓ వి.మధుబాబు, అటవీ శాఖ సిబ్బంది ఉన్నారు.

# బీజేపి పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**-ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పై టీఆర్ఎస్ గుండాల దాడి సిగ్గుచేటు**

**-ఓటమి భయంతోనే కేసీఆర్ కుట్రలు**

*ప్రభాతవార్త, పోచమ్మమైదాన్*

మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలోభాగంగా బీజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పై టీఆర్ఎస్ గుండాల దాడిని ఖండిస్తున్నామని బీజేపి పార్టీ వరంగల్ జిల్లా నాయకులు కుసుమ సతీష్ అన్నారు. ఈ సందర్భంగా బీజేపి పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో పోచమ్మమైదాన్ సెంటర్‌లో టీఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీజేపి నాయకులు మునుగోడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈటల కాన్వాయ్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెరాస పార్టీ నాయకులు ఓటమి భయంతోనే సీఎం కేసీఆర్ డైరెక్షన్‌లోనే ఈటల పై దాడి చేశారిని వారు మండిపడ్డారు. ఎంతో ప్రజాదారణ కలిగిన నాయకుడిపై దాడి చేయడం హేయమైన చర్యఅని మునుగోడులో బీజేపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి భారీ మెజార్టీలో గెలవడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటున్న కేసీఆర్



కుటుంబంకు బీజేపి చేతిలో మరళ ఓటమి తప్పదని వారు హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, నాయకులు సముద్రాల పరమేశ్వర్, పోలేపాక మార్టిన్, ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్,ఎరుకల రఘునారెడ్డి, బీజేపి నాయకులు మురళీ మనోహర్, కార్యదర్శి గడల కుమార్, సుమన్ భత్రీ, కూచన క్రాంతి, బైరి శ్యాంసుందర్, కొలారియా, ఓం భాయి, చింతం రాజు, గోక వెంకట్, కొమ్మాకుల నాగరాజు, సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మీయుల మధ్య జన్మదిన వేడుకలు

*పోచమ్మమైదాన్, నవంబర్ 2, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ మహానగరం 23వ డివిజన్, బీజేపి నాయకులు ఆడెపు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు అభిమానులు స్థానిక ప్రజల ఆధ్వర్యంలో డివిజన్‌లో కేక్ కటింగ్ చేసి పండగలా ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అభిమానులు, స్థానిక యువకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరించి వారికి అండగా నిలిచే ఆత్మీయుడని అంతేకాకుండా యువతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి వారికి చేదోడు వాదోడుగా నిలిచే గొప్ప వ్యక్తిగా డివిజన్ కార్యకర్తలకు అండగా నిలిచే నాయకులని వారు కొనియాడారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్తలు, డివిజన్ ప్రజలు అభిమానులు కలిసి ఆడెపు శ్రీనివాస్‌కు గజమాల వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్లు బస్వరాజు కుమారస్వామి, ఆకుతోట రామ తేజస్వినీ శిరీష్, ఆడెపు స్వప్న సదానందం, ముఖ్య నాయకులు, తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# నేరాలు-దారుణాలు

## సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

**- ఏసీపీ డి.రఘుచందర్**

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు2, ప్రభాతవార్త:*



విద్యార్థులు, ప్రజలు సైబర్‌నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ డి.రఘుచందర్ అన్నారు. బుధవారం ఏసీపీ మండలంలోని శివునిపల్లి గ్రామంలోని గోలిరామలింగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్‌నేరాలపట్ల అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రతీ విద్యార్థి వారి తల్లిదండ్రులను, బంధువులను, మిత్రులను సైబర్‌నేరాల బారినపడకుండా చూసుకోవాలని విద్యార్థులకు సూచనలు చేశారు. రోడ్డుభద్రత నియమాలు విధిగా పాటించాలని, చెడు వ్యసనాలైన గుట్కా, గంజాయి లాంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఆకతాయిలు అమ్మాయిలను ఇబ్బందులకు గురిచేస్తే వెంటనే 100కు డయల్‌చేయాలని చెప్పారు. ఆధార్‌కార్డు, ఏటీఎంకార్డు, బ్యాంక్ అకౌంట్, సిమ్‌కార్డు, ఆన్‌లైన్ బెట్టింగ్, ఉచిత వైఫై ఆఫర్, ఆన్‌లైన్ షాపింగ్, మోసపూరిత లోన్ ఆప్‌లు, ఫేస్‌బుక్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడైనా సైబర్‌నేరాలు జరిగినప్పుడు ఆలస్యం చేయకుండా వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కి కాల్‌చేసి ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గంజాయి పండించినట్లు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో సీఐ అల్లె రాఘవేందర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రాజిరెడ్డి, అధ్యాపకురాలు వి.లలిత, ఎన్‌సీసీ పీవో కమలాకర్, లావణ్య విద్యార్థులు పాల్గొనా న్నరు.

## డిసిఎం ఢీకొని వ్యక్తి మృతి

*దంతాలపల్లి, నవంబర్, 02, ప్రభాతవార్త*

ద్విచక్రవాహనం, డిసిఎం ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గున్నేపల్లి గ్రామ శివారు మర్రికుంట తండాకు చెందిన గుగులోతు వీరన్న (40) తన తండ్రి పాండ్యతో దంతాలపల్లి నుండి తన గ్రామానికి వెళుతుండగా తూర్పు తండ దాటిన తర్వాత మూలమలుపు వద్ద సూర్యాపేట నుండి దంతాలపల్లి వైపు వస్తున్న డిసిఎం ద్విచక్రవాహనాన్ని ఢీకొనగా వీరన్నకు తీవ్ర గాయాలవ్వగా వెంటనే తొర్రూరులోని ఒక ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. మృతుని భార్య గుగులోతు సరోజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డిసిఎం డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఈగ లావణ్య పార్థీవదేహానికి నివాళులు

**-నగర మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు**

*ప్రభాతవార్త, పోచమ్మమైదాన్*



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హన్మకొండ జిల్లా కోశాధికారి, ఈగ వెంకటేశ్వర్లు సతీమణి ఈగ లావణ్య పరమపదించినందున గ్రేటర్ వరంగల్ నగర మేయర్, మాజీ ఎంపీ గుండు సుధారాణి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్ బుధవారం హన్మకొండలోని వారి నివాస గృహానికి వెళ్లి ఈగ లావణ్య మృతదేహం వద్ద నివాళులర్పించి, సంతాపం ప్రకటించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.




## ఇంటి నెంబర్లు ఇవ్వరేం....?

### నాలుగో వార్డు కౌన్సిలర్ దేవునూరి రమ్యకృష్ణ మేఘనాథ్

*పరకాల, నవంబర్ 2, ప్రభాతవార్త*

పరకాల పురపాలక సంఘం పరిధిలోని నాల్గవ కౌన్సిలర్ వార్డులో గత కొన్ని సంవత్సరాలుగా ఇండ్లు నిర్మించుకొని నివసిస్తున్నప్పటికి ఇంటి



నంబర్లు ఇవ్వరేంటని ఆ కౌన్సిలర్ దేవునూరి రమ్యకృష్ణ మేఘనాథ్ ప్రశ్నించారు. ఇంటి నెంబర్లు కేటాయించాలని కమీషనర్‌కు వినతిపత్రం కూడా సమర్పించిన స్పందన లేదన్నారు. రాత్రికి రాత్రి ఎలాంటి అనుమతి లేకుండా నిర్మించుకున్న రెండు షెటర్లు 8-213/7/1,8- 215/బి/7/ఎ/1లకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు లేకుండానే ఇంటి నెంబర్లు కేటాయించారని అన్నారు. అయితే తాము కొన్ని సంవత్సరాలుగా నెంబర్లు కేటాయించాలని కోరుతున్న కమీషనర్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇలాంటి నెంబర్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో బొచ్చు కుమార్, రాజపోచయ్య, పసుల రమాదేవి, శంకర్, బొట్ల మొగిళి, కుమ్మరి ఎల్లయ్య, ఎస్.కే ఫాతిమా, లంక దాసరి అశోక్, సూరయ్య తదితరులు ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ కమీషనర్ ఇంటి నెంబర్లు కేటాయించి వారికి న్యాయం చేయాలని రామకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## ఎన్ఐటిలో సీటు సాధించిన విద్యార్థినిని అభినందించిన ఏసీపీ

*రాయపర్తి, నవంబర్ 2, ప్రభాతవార్త*

రాయపర్తి మండలంలోని మొరిపిరాల గ్రామానికి చెందిన భూక్య ప్రియాంక కేరళాలలోని కాలికట్‌లో ఎన్ఐటి సీట్ సాధించినందుకు గాను బుధవారం వర్ధన్నపేట ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ




సదన్‌కుమార్, ఎస్ఐ బండారి రాజులు అభినందించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివినప్పుడే ఉన్నత స్థాయికి చేరుతారని ఆయన అన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

*జరాయపర్తి, నవంబర్ 2, ప్రభాతవార్త*

మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన చిన్నపాక శ్రీలత ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం బాధిత కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ నాలమస సారయ్య పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు.



## సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల వినియోగంపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

### సీఐ పుల్యాల కిషన్

*పరకాల, నవంబర్ 2, ప్రభాతవార్త*

సైబర్ నేరాలు సామాజిక మాధ్యమాల వినియోగంపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని పరకాల సీఐ పుల్యాల కిషన్ తెలిపారు. బుధవారం ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో విద్యార్థులకు ఆన్లైన్ మోసాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులకు ముఖ్య అతిథిగా స్థానిక సీఐ కిషన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరు విద్యాభ్యాసంలో కొత్త విషయాలను నేర్చుకుంటూ సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అవగామన కలిగి ఉండాలన్నారు. నేటి సమాజంలో ఆన్లైన్ మోసాలు విపరీతంగా కొనసాగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరు ఈ ఆన్లైన్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండి తోటి వారికి అవర్నెస్ కల్పించాలన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన






కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ డిజిటలైజేషన్ రంగంలో మంచితో పాటు చెడు కూడా ఉందనీ తద్వారా ప్రతి ఒక్కరు అనవసర లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. ఎక్కువ సమయం ఫోన్ చూడటం వల్ల కంటి సమస్యలకు గురికావాల్సి వస్తుందన్నారు. ఫోన్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ సోషల్ మీడియాలో ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలగాలన్నారు. వాట్సప్ హ్యాకింగ్ విషయాలపై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు. వాట్సప్ సెట్టింగ్లో స్టెప్ వెరిఫి కేషన్ ప్రతి ఒక్కరు చేసుకోవాలన్నారు. అనవసరంగా క్యూఆర్ కోడ్‌లు స్కానింగ్ చేయవద్దన్నారు. 18 నుండి 28 సంవత్సరాల వారు అతివేగం, ట్రిబుల్ రైడింగ్ చేయవద్దన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక వింగ్ ఏర్పాటై నేడు ఉమెన్స్ రక్షణ, భద్రత విషయమై క్రియాశీలకంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రశాంత్‌బాబు, పోలీస్ సిబ్బంది, కళాశాల లెక్చరర్లు, 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి

*పరకాల, నవంబర్ 2, ప్రభాతవార్త*

మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా ప్రచారం చివరి రోజు అయిన మంగళవారం హుజురాబాద్ ఎమ్మెల్యే ఈగెల రాజేందర్ కాన్వాయిపై రాళ్లతో దాడి జరిపి ఆయన అంతమొందించడానికి టిఆర్ఎస్ చేస్తున్న కుట్రలను ప్రతి ఒక్కరు ఖండించాలని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి తీవ్రంగా ఖండించారు. మునుగోడు ఉప ఎన్నిక ప్రచార బాధ్యతలను తనపై వేసుకొని బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపు కోసం రాత్రి పగలు కష్టపడి పనిచేస్తున్న ఈటెల రాజేందర్‌ను నిలువరించేందుకు టిఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్సీ రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి, జనగామ, జిల్లా పరిషత్ చైర్మన్ తదితరులు మునుగోడు మండలం పలివెల గ్రామంలో రాళ్లతో దాడి చేయడం అనాగరికమైన చర్యగా ఆయన అభివర్ణించారు. తెలంగాణ



ఉద్యమకారుడైన ఈటెల రాజేందర్‌పై దాడి చేసే స్థాయికి తెరాస ఎదిగింది అంటే దాన్ని వాతావరణానికి నాందిగా చెప్పవచ్చని బిక్షపతి స్పష్టం చేశారు. ఇలాంటి భౌతిక దాడులతో భారతీయ జనతా పార్టీ నాయకులను కార్యకర్తలను ఎంత మాత్రం నిలువరించలేదని వారు స్పష్టం చేశారు. ఈటెల రాజేందర్‌పై దాడి చేయించిన ముఖ్యమంత్రి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. దాని చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. ఈటెల రాజేందర్‌కి ఏదైనా జరిగితే అందుకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాల్సి ఉంటుందని మొలుగూరి బిక్షపతి స్పష్టం చేశారు.

## అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పది

### బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యుడు పావుశెట్టి వెంకటేశ్వర్లు

*పరకాల, నవంబర్ 2, ప్రభాతవార్త*

అన్నిదానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యుడు పావుశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం కార్తిక మాసాన్ని పురస్కరించుకొని స్థానిక భవానీ కుంకుమేశ్వర ఆలయంలో పట్టణానికి చెందిన డాక్టర్ రజినీకాంత్ అనిత దంపతులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్నదానికి మించిన దానం మరొకటి లేదని, ఏ దానమిచ్చినా, ఎంత ఇచ్చినా కూడా ఇంకా కావాలనిస్తుంది. కానీ అన్నదానం తీసుకున్న వారు ఇంక చాలు అని సంతృప్తి చెందుతారన్నారు. ఏ దానమిచ్చినా దానం తీసుకునే వారిని సంతృప్తిపర్చలేమన్నారు.

**వైభవంగా కార్తీక మాసం పూజలు....**

కార్తిక మాసం నేపథ్యంలో స్థానిక భవానీ కుంకుమేశ్వర ఆలయంలో సందడి వాతావరణం నెలకొంది. ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. శివుడికి అర్చనలు, అభిషేకాలు, నిర్వహించారు. అదేవిధంగా సాయం సంధ్య వేళ ముక్కోటి దేవతలను ఆరాధిస్తూ ఆకాశ దీపాలను వెలిగించారు. పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయంకు విచ్చేసి ప్రత్యేక పూజలు ఆచరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండె వెంకటేశ్వర్లు, అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణశర్మ, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజల మన్ననలు పొందుతున్న నాయకులను అణచివేయడమే కేసీఆర్ లక్ష్యమా

**- కేయూ జాక్ చైర్మన్ తిరుపతియాదవ్**

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు2, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో ఉప ఎన్నికల మీద ఉన్న సోయి విద్యార్థి, నిరుద్యోగుల మీద, యూనివర్శిటీలపైన లేకపోవడం పట్ల సీఎం కేసీఆర్ సిగ్గుపడాలని కేయూ జాక్‌చైర్మన్ తిరుపతియాదవ్ విమర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వందలమంది బలిదానాలు, వేలమంది విద్యార్థుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయ్యిందన్నారు. యూనివర్శిటీలను నిర్వీర్యం చేసి సమాజంలో ప్రజల్లో చైతన్యం తగ్గించడంకోసమే కేసీఆర్ విద్యావ్యవస్థను యూనివర్శిటీలను భ్రష్టు పట్టిస్తున్నాడని, తెలంగాణ ఉద్యమంలో యూనివర్శిటీల విద్యార్థులతో మమేకమై ఉద్యమంలో పనిచేసిన బీసీ బిడ్డ ఈటెల రాజేందర్‌పైన నాటి తెలంగాణ ఉద్యమ ద్రోహి పల్లారాజేశ్వర్‌రెడ్డి దాడులకు పాల్పడే విధంగా ప్రేరేపించి సామన్యులను బలిచేసే చరిత్ర పల్లారాజేశ్వర్‌రెడ్డిదని విమర్శించారు. తాను ఎమ్మెల్సీగా గెలువడంకోసం విద్యార్థులకు, నిరుద్యోగులకు మేధావులకు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యానికి మాయమాటలు చెప్పి నేడు వాళ్ల అందరిని మోసం చేసిన చరిత్ర పల్లాదని దుయ్యాబట్టారు. మునుగోడులో ఈటెల రాజేందర్ కాన్వాయ్‌పైన పల్లా దాడితో టీఆర్ఎస్ మునిగిపోవడం ఖాయం అని తెలంగాణ ప్రజలకు విముక్తి ఖాయం అన్నారు. నిఖార్సయిన ఉద్యమనాయకులు అయిన బీసీ నాయకులు ఎవరైనా ప్రజలగుండెల్లో కేసీఆర్, కేటీఆర్‌కన్నా



ఎక్కువస్థానం సంపదించుకుంటే వారిపైన దాడులు చేయడం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. టీఆర్ఎస్‌పార్టీలో ఉద్యమద్రోహులు రావడం వలన ఉద్యమకారులకు అన్యాయం జరుగుతుంది నిజంకాదా అన్నారు. ఉద్యమ ద్రోహులను అందలం ఎక్కించిన కేసీఆర్‌కి ఉద్యమ ద్రోహులకు బుద్ధిచెప్పడానికి విద్యార్థులు నిరుద్యోగులు, మేధావులు, ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## ఇండియన్ కరెన్సీపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి

*శాయంపేట, నవంబరు2, ప్రభాతవార్త:*



భారతకరెన్సీ నోట్‌పై డాక్టర్ బీఆర్.అంబేద్కర్ బొమ్మను ముద్రించాలని బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగ్గం సుమన్ డిమాండ్‌చేశారు. బుధవారం భారతదేశంలోని ప్రజలు స్వేచ్ఛా సమానత్వం సోదరభావం కులమత లింగబేధాలు అనేవి చూపకుండా జీవిస్తున్నారు అంటే భారత రాజ్యాంగ స్ఫూర్తి అని ఈసందర్భంగా తెలిపారు. ఈరోజు రాజకీయ పరిపాలన వ్యవస్థ ప్రజాస్వామ్య బద్దంగా జరిగే విధంగా ప్రతీ పౌరునికి కొన్ని హక్కులు విధులు కల్పించి అందరిని సమాన దృష్టితో చూసే విధంగా భారత రాజ్యాంగాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య గణతంత్ర లిఖిత రాజ్యాంగాన్ని అందించిన ఘనత అంబేద్కర్‌ది అన్నారు. అంతగొప్ప మహనీయుని చిత్రాన్ని భారతకరెన్సీ నోటుపై మురదించాలని, ఆ మహనీయునికి ఇచ్చే గొప్ప గౌరవం అన్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్, ఏపీజె అబ్దుల్‌కలాం చిత్రాలను ఇండియన్ కరెన్సీపై ముద్రిస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం తక్షణమే విశ్వమేధావి,భారతదేశ దిశా నిర్దేశకుడు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రాన్ని ఇండియా కరెన్సీపై ముద్రించాలని డిమాండ్‌చేశారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని లేనియెడల సమాజంలో ఉన్నటువంటి సబ్బండ వర్గాలను బహుజన మేధావులను ఏకం చేసుకుని ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## ఎల్కతుర్తిలో నిత్యంజరుగుతున్న ఇసుక రవాణాను అరికట్టాలి

*ఎల్కతుర్తి, నవంబర్ 2, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో జోరుగా ఇసుక రవాణాను చేస్తున్న వారిని అదుపు చేయాలని జిల్లా అధికారులకు తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు సర్వే నెం. 73లో 23 ఎకరాలు అసైన్డ్ భూమిని కేటాయించారు. ఈ భూమిలో కూడా కొంతమంది వ్యక్తులు ఫిల్టర్ ఇసుకను అక్రమంగా తరలిస్తున్నప్పటికీ సంబంధించిన అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని అక్రమంగా ఫిల్టర్ ఇసుకను తరళిస్తున్న వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని విలేకరుల సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ తూముల సదానందం హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కుమారస్వామి జిల్లా నాయకులు తాళ్లపల్లి ఐలయ్య మండల అధ్యక్షులు అంబాల ఆనంద్ అంబాల ఆర్య రాజు అంబాల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సిబ్బంది ప్రజలను చైతన్యవంతం చేయాలి

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



ఆరోగ్య సిబ్బంది ప్రజలను ఓటు హక్కు కలిగి ఉండటం, ఆధార్‌తో అనుసంధానం చేయడం ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవడం వంటి విషయాలలో చైతన్య పరచడంలో భాగస్వాములు కావాలని, వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని హనుమకొండ డీఎంహెచ్‌వో డాక్టర్ బి.సాంబశివరావు పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి హన్మకొండ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం బూత్ లెవల్ ఆఫీసర్‌లుగా పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు తమకు ఇచ్చిన పరిధిలో ఉన్న ఓటరులందరిని ఫారం 6బిని నింపి ఆధార్‌తో అనుసంధానం చేయించాలని అలాగే ఓటరు హెల్ప్‌లైన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. 18 సంవత్సరాల నిండిన వారందరు ఫారం 6ను వినియోగించి ఓటరుగా నమోదు చేసుకోమని చెప్పాలన్నారు. ఈ సమావేశంలో అడీషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ టి.మదన్‌మోహన్‌రావు, డిప్యూటి డీఎంహెచ్‌వో డాక్టర్ యాకుబ్‌పాషా, జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్‌రెడ్డి, హెచ్‌ఈఈవో ఎల్.చంద్రశేఖర్, సీహెచ్‌వో మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలు పట్టించుకోనిప్రభుత్వాలు

**జిల్లా అధ్యక్షుడు ఎండి.సాదిక్**

*మామునూర్ నవంబర్ 02 ప్రభాతవార్త*



భవననిర్మాణ రంగాల కార్మికుఎల సమస్యలను ప్రబుత్వాలు పట్టిచ్చుకోవడం లేదని హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ఎండి.సాదిక్ అన్నారు. బుదవారం రాంపూర్‌లో జిల్లా ముఖ్య కార్మికుల సమావేశం జెరుపోతుల బిక్షపతి అద్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా రాష్ట్ర కార్యదర్శి గిన్నారపు మహేందర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామి, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ఎండి.సాదిక్ లు పాల్గొన్నారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ కార్మికులకు జరుగుత్ను అన్యాయం కనీస ఉపాది అవకాశాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాను ఆరు ముక్కలుగా చేసినా కనీస న్యాయం జరగడం లేదని అసలు 33జిల్లాలో లేబర్ అధికారులు పూర్తిస్థాయిలో లేకపోవడం ప్రభుత్వాలకు కార్మికులపై ఉన్న చిత్తశుద్ధి తెలుస్తుందని అన్నారు. ప్రజా ప్రతినిదులకు జాల్లా కల్టెర్లకు వినతి పత్రాలు సమర్పించినా పలితం లేదని వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకుని కార్మికుల సమస్యలకు సరిష్కార మార్గాలు చూపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో వినతులు పేరుకు పోయాయని ఇలాగే కార్మికులపై వివక్ష కొనసాగితే రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుతంపై తిరుగుబాటు జెండా ఎగర వేస్తామని హెచ్చరించారు.




## పీడీఎస్‌యు ర్రాష మహాసభల విజయవంతానికి బైక్‌ర్యాలీ

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు2, ప్రభాతవార్త:*



పీడీఎస్‌యు తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం పీడీఎస్‌యు గ్రేటర్ వరంగల్ కార్యవర్గం ఆధ్వర్యంలో కేయూ మొదటి గేటు నుంచి ఫాతిమా బ్రిడ్జి వరకు విద్యార్థులు బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్‌ర్యాలీని పీడీఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇడంపాక విజయ్ ఖన్నా జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీడీఎస్‌యు గ్రేటర్ వరంగల్ అధ్యక్ష, కార్యదర్శులు రాచకొండ రంజిత్, బుస్స శివకుమార్‌లు మాట్లాడుతూ పీడీఎస్‌యు రాష్ట్ర మహాసభల విజయవంతంకోసం ఈనెల 4వ తేదీన జరిగే విద్యార్థుల మహాప్రదర్శనకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీడీఎస్‌యు మాజీ జిల్లా అధ్యక్షులు రాచర్ల బాలరాజు, కేయూ కార్యదర్శి కామగోని శ్రావణ్, వంశీ హరీష్, మహేష్, శ్రీకాంత్ సాగర్, కృష్ణ, నితిన్‌రామ్, చరణ్‌క్రాంతి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ కార్మిక నాయకుడు మెట్టురవి సీఐటీయులో చేరిక

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు2, ప్రభాతవార్త:*



కాకతీయ యూనివర్శిటీ కార్మికసంఘం నాయకుడు మెట్టు రవి బుధవారం కేయూలో జరిగిన సమావేశంలో సీఐటీయులో చేరడం జరిగింది. సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్ జిల్లా అధ్యక్షుడు గాదె ప్రభాకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్, ఆఫీస్ బేరర్స్ టి.ఉప్పలయ్య, బొట్ల చక్రపాణి సమక్షంలో సీఐటీయులో చేరారు. గతంలో యూనివర్శిటీ సమస్యలపైన అనేక ఉద్యమాలు నిర్వహించి విజయం సాధించిన తన మాతృసంస్థ సీఐటీయులో చేరడం ఆనందంగా ఉందని మెట్టురవి తెలిపారు. కార్మిక సమస్యలకోసం రాజీలేని పోరాటాలు చేస్తున్న సీఐటీయు కార్మికులకు న్యాయం చేస్తుంది కాబట్టే మళ్లీ సీఐటీయు చేరుతన్నట్లు తెలిపారు. సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ మెట్టురవి సీఐటీయులోకి రావడం సంతోషకరమని, సీఐటీయు నిర్వహించే పోరాటాలు కార్మికసమస్యల పరిష్కారంకోసం రాబోవు కాలంలో యూనివర్శిటీ ఉద్యోగుల పర్మినెంట్ కనీస వేతనాల అమలు ఈఎస్ఐ పీఎఫ్‌కోసం ఉద్యమాలు చేస్తుందని ఆయన తెలిపారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

సూపరింటెండింగ్ ఇంజనీర్ హన్మకొండ కార్యాలయ ప్రాంగణములో విద్యుత్ నియంత్రణ మండలి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని విద్యుత్ వినియోగదారుల దినోత్సవం జరుపబడునని ఇందులో పౌర సేవాపత్రము, పీజీఆర్ఎఫ్, ఈఆర్‌సి విధులపైన అవగాహన కల్పించబడునని కావున వినియోగదారులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలన్నారు.




# అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చడం అమానుషం

చెన్నారావుపేట, నవంబర్ 2, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చడం అమానుషమని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు సాదు నర్సింగరావు, ఎంఆర్‌పిఎస్ టిఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి నర్మెట్ట యాదగిరిలు అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా దారూరు మండలం దేవుల్లపల్లి గ్రామంలో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహాన్ని ద్వంసం చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ మేరకు చెన్నారావుపేటలో బుదవారం విలేకరులతో మాట్లాడుతూ కొంత మంది ప్రబుద్దులు ఇలాంటి ఘటనలకు పాల్పడడం విచారకరమన్నారు. ఇందుకు బాధ్యులైన దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. అలాగే ద్వంసమైన విగ్రహ స్థానంలో ప్రభుత్వమే కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి అంబేద్కర్ ఆశయాన్ని కొనసాగించేలా కృషి చేయాలన్నారు.

# జయముఖిలో డేటా అనాలసిస్‌పై వర్క్‌షాపు

చెన్నారావుపేట, నవంబర్ 2, ప్రభాతవార్త




స్థానిక ముగ్దుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం డేటా అనాలసిస్‌పై ఒక రోజు వర్క్‌షాపు నిర్వహించారు. స్థానిక కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ వారి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ ప్రొఫేసర్ డాక్టర్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్క్ షాపు యొక్క ప్రధాన్యతను వారు వివరించారు. డేటాను ఎలా అనాలసిస్ చేయాలో వారికి అవగాహన కల్పించారు. కళాశాల స్థాయిలోనే విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంపై మరింత పట్టు సాధించాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థులు వినియోగించుకొని ఉత్తమ పలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యజమాన్యం శంకర్‌రెడ్డి, ప్రొఫేసర్ లోకనాథరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు, హమీద్‌పాషా, వివిధ విభాగాల అధిపతులు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ వరుణ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు సదరన్ క్యాంపును సద్వినియోగపర్చుకోవాలి

నర్సంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త



వరంగల్ జిల్లా నందు నవంబర్ నెలలో నిర్వహించే సదరన్ క్యాంపులు తేదిలు ఖరారయ్యాయని వాటిని సద్వినియోగపర్చుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా నవంబర్ 9, 10, 11వ తేదిల్లో ఆర్థో (ఎముకల) విభాగం, 16న పక్షవాతం విభాగం, 18న మూగ మరియు చెవిటి విభాగం 29న మానసిక విభాగానికి సంబందించిన క్యాంపులు ఉంటాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు నేటి నుండి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు.

# అమరుల ఆశయ సాధన కోసం ఉద్యమించాలి

చెన్నారావుపేట, నవంబర్ 2, ప్రభాతవార్త

అమరవీరుల ఆశయ సాధన కోసం కార్యకర్తలు ఉద్యమించాలని అఖిలభారత కార్మిక సంఘాల సమాఖ్య న్యూతెలంగాణ రాష్ట్ర అద్యక్షులు మేడెం మల్లేషం అన్నారు. సిపిఐఎంఎల్ నర్సంపేట జోనల్ కమిటి ఆధ్వర్యంలో అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని కోనాపురం, ఉప్పరపల్లి గ్రామాల్లో పార్టీ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది ఉద్యమకారులు భూమి కోసం భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాటాలు చేశారన్నారు. నాటి ప్రజా విప్లవ పోరాటాల్లో ఎంతో మంది తమ ప్రాణాలు కోల్పోయారన్నారు. వారి ఆత్మశాంతి కోసం తమ వంతు కృషి చేయాలన్నారు. కాగా కేంద్ర రాష్ట్ర ప్రభుతా ్వలు అవలంభిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. ప్రజలంతా ఏకమై ప్రభుత్వాల దోపిడిని అడ్డుకోవాలన్నారు.



ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలి సంఘం జిల్లా నాయకులు ఈరెల్లి రాంచందర్, అందె లక్ష్మీనారాయణ, కే.ప్రసాద్, సాగర్, సదానందం, ఐలయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈటెల రాజేందర్‌పై దాడి అమానుషం

నర్సంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త

మునుగోడు ఎన్నిక ప్రచారంలో ప్రజాస్వామ్యబద్ధంగా పాల్గొన్న ఈటెల రాజేందర్‌పై రాళ్లతో దాడి చేయడం అమనుషమని స్థానిక బిజెపి నాయకులు మండిపడ్డారు. బుదవారం బండి సంజయ్ పిలుపు మేరకు రేవూరి ప్రకాశ్‌రెడ్డి సూచనల మేరకు కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా పోలీస్ పర్మిషన్‌తో మునుగోడు మండలం పలివెల గ్రామంలో ప్రచారం చేస్తుండగా బిజెపి కార్యకర్తలపై ఎమ్మెల్యేలమని మరిచిపోయి రోడ్ సైడ్ రౌటీల మాదిరి టిఆర్ఎస్ కార్యకర్తలతో రాళ్లు, కర్రలతో దాడి చేయడం హేయమయైన చర్య అన్నారు. బాల్నె జగన్ మాట్లాడుతూ పెద్ది సుదర్శన్‌రెడ్డి ఉప ఎన్నికలలో ఊరి ప్రజలకు రోజు మందు, విందు, నిర్వహించడం యువతను తాగుబోతులను తయారు చేస్తూ వారి జీవితాలను నాశనం చేస్తున్నారన్నారు. ఓడిపోతామనే భయంతో ఇలాంటి దాడులకు కేటీఆర్ డైరెక్షన్‌లోనే ఇదంతా జరుగుతుందన్నారు. ప్రజాక్షేత్రంలో మీకు శిక్షలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ వడ్డేపెల్లి నర్సింహారావు, సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణగౌడ్, చిలువేరు రమేష్, జిల్లా కిసన్ మోర్చ ఉపాధ్యక్షులు కటుకూరి దామోదర్‌రెడ్డి, ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సమ్మయ్య, నర్సంపేట మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు తక్కళ్ళపెల్లి ఉమ, చింతం విజయరాణి, కోమటి సరోజన, సుంకరనేని జానకి, పంజాల రాము, పట్టణ బిజెవైఎం అద్యక్షులు గూడూరు సందీప్, బిజెవైఎం ఉపాధ్యక్షులు కోమాండ్ల సప్తగిరిరెడ్డి, ఠాకూర్ విజయ్‌సింగ్, బిజెవైఎం రూరల్ అధ్యక్షులు తడుగుల అంబేద్కర్, కందికొండ శ్రీను, సాయి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు



**నల్లబెల్లిలో....**

మంగళవారం బిజెపి రాష్ట్ర నాయకుడు హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై టిఆర్ఎస్ నాయకులు చేసిన దాడికి నిరసిస్తూ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో సీఎం కేసిఆర్ దిష్టిబొమ్మను బుదవారం మండల కేంద్రంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు రేవూరి నర్సింహారెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో జరిగే ఉప ఎన్నికల్లో బిజెపి విజయకేతనం ఎగురవేస్తుందన్న విషయాన్ని జీర్ణించుకోలేక ఓటమి భయంతో బిజెపి నాయకులపై టిఆర్ఎస్ నాయకులు దాడి చేయడం నిరంకుష పాలనకు నిదర్శనం అన్నారు. రాభోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజలు బొంద పెడుతారని ఆయన గుర్తు చేశారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కుటుంబ పాలన కొనసాగిస్తున్న కేసిఆర్ ప్రభుత్వానికి త్వరలో రాష్ట్ర ప్రజలు చరమ గీతం పాడుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి వల్లె రమేష్, బొట్ల పవన్, జిల్లా నాయకులు పాపయ్య, బోల్ల రవీందర్, కొయ్యడ కుమారస్వామి, వక్కల శివకుమార్, బోల్ల నారాయాణ, బేతి కర్ణాకర్, అనంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

నర్సంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త




విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోషించి సమాజంలో మంచి గుర్తింపు పొందాలని పట్టణ ఏసిపి సంపత్‌రావు అన్నారు. సోమవారం బిట్స్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థుల వెల్‌కమ్ పార్టీకి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ విద్యార్థులు తమ సమయాన్ని వృదా చేయకుండా కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని తద్వారా అందరికీ ఆదర్శంగా నిలవాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరండా ఉండాలని, కళాశాలలో మంచి స్నేహితులతో స్నేహం చేసి కాలేజీకి మంచి పేరు తేవాలని సూచించారు. ఇందులో కళాశాల చైర్మన్ డా.రాజేంద్రప్రసాద్, కళాశాల ఏవో సురేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దిశ పోస్కో చట్టాలను పగడ్బంధీగా అమలు పరచాలి

నర్సంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త




వరంగల్ జిల్లా దిశ పోస్కో చట్టాలను పగడ్బందీగా అమలు పరచాలని దుగ్గొండి సీఐ సూర్యప్రసాద్‌ని మర్యాదపూర్వకంగా కలిసి ఇంటర్నేషనల్ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్‌కుమార్ పూలబోకే అందించారు. ఈ సంధ్బంగా వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలను అరికట్టాలని అలాగే దిశా పోస్కో చట్టాలను ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పగడ్బందీగా అమలు పరచాలని దళిత గిరిజనులు మహిళలపై అత్యాచారాలను నిరోధించాలని నేరస్తులపై కఠినంగా శిక్షలు పడేలాగా చట్టాలను అమలు పరచాలని కోరారు. సీఐ సూర్యప్రసాద్ వెంటనే స్పందించి తన పరిధిలో ఉన్న కేసులను వెంటనే పరిష్కారం చేస్తానని నేరస్తులను ఎంతటి వారైనా కఠినంగా వ్యవహరిస్తానని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టాలన్ని, దిశ ప్రోస్కో చట్టాలను న్యాయపరంగా అమలు చేస్తానని హామి ఇచ్చారు.

# తాళ్లపాడులో బిఆర్ఎస్ దిష్టిబొమ్మ దగ్ధం

**ఓటమి భయంతోనే**

**బిజెపి పై దాడులు**

**బిజెపి మండల అధ్యక్షులు**

**భూక్య జవహర్ లాల్**



*వెంకటాపూర్, నవంబర్ 2, ప్రభాతవార్త :*
ముఖ్యమంత్రి కేసిఆర్ నియంతృత్వ పోకడకు మునుగోడు ప్రజలు బీఆర్ఎస్ ను బొంద పెడతారని ఆ పార్టీ మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ అన్నారు. ఈటెల రాజేందర్ పై టిఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేయడాన్ని నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలోని తాళ్లపాడులో బీఆర్ఎస్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రెండుసార్లు ఓడిపోయిన బీఆర్ఎస్ ఓటమి భయంతోనే మునుగోడులో దాడులకు పాల్పడుతుందని ఆయన అన్నారు. ఈటెల పై దాడి చేసిన దుండగులపై పోలీసులు చట్టరీత్య చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పైడాకుల మల్లేష్, పచ్చిమట్ల తిరుపతి, గొల్లపల్లి రవి, బంటు మొగిలి, కృష్ణ, తిరుపతి, దర్శన్, రాజేందర్, శ్రీను, బిక్షపతి, వీరస్వామి, నాగరాజు, రాజ్ కుమార్, యాదగిరి గౌడ్, శ్రీధర్, సారంగపాణి, ప్రేమ్‌సింగ్, నరేష్, రాజు, సతీష్, సురేశ్, బీట్ల ప్రసాద్, కారుపోతుల దేవేందర్ పాల్గొన్నారు.

## కేజీబీవీలో భోజనం భేష్

**జీసీడీఓ రమాదేవి**

*వెంకటాపూర్, నవంబర్ 2, ప్రభాతవార్త :*



మండలంలోని జవహర్‌నగర్ కేజీబీవీ పాఠశాలను జిసిడిఓ రమాదేవి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం చేసి సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వంటలు రుచికరంగా ఉన్నాయని తెలిపారు. అనంతరం పిల్లలకు పరీక్షల పరంగా సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జీ ఎస్ఓ బి. లలిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ఆర్సీ జిల్లా అధ్యక్షుడిగా రాజశేఖర్

*ములుగు, నవంబర్ 2, ప్రభాతవార్త :*



జాతీయ మానవ హక్కుల మండలి (ఎన్‌హెచ్ఆర్సీ) జాతీయ అధ్యక్షులు డా.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఐలినేని శ్రీనివాసరావు, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మొగుళ్ల భద్రయ్యలు ములుగు జిల్లా శాఖ అధ్యక్షుడిగా ములుగు మండలం జీవంతరావుపల్లె గ్రామానికి చెందిన పాలిత్య రాజశేఖర్ నాయక్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ నాయక్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు ప్రజా శ్రేయస్సుకు కృషి చేస్తానని తెలిపారు.

## దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

*భూపాలపల్లి, నవంబర్ 02, ప్రభాతవార్త*
భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని వద్ద సెక్యూరిటి గార్డుపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఐఎన్‌టియుసి బ్రాంచీ ఉపాధ్యక్షుడు జోగ బుచ్చయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లారీ ఓనర్, సెక్యూరిటి గార్డు వద్ద జరిగిన గొడవ విషయంలో సింగరేణి యాజమాన్యం తలదూర్చటం సరికాదని, సెక్యూరిటి గార్డుపై దాడి చేయటం విచారించదగిన విషయమని అన్నారు. సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం పనిచేసు_్తన్న సెక్యూరిటి గార్డుకు ఐఎన్‌టియుసి అండగా నిలుస్తుందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు వేణుగోపాల్, సిరంగి రాజయ్య, రాజేష్, శనిగరపు శ్రీనివాస్, బండి శ్రీనివాస్, గట్టురాజు, కూతురు కుమార్, సుందరగిరి భాస్కర్ పాల్గొన్నారు.



# ఓవర్‌లోడ్‌తో ఇసుక దందా ....?

**-అడ్డు అదుపులేని**

**ఇసుక లారీల రవాణా**

**-జిల్లా అధికారుల కనుసన్నల్లోనే**

**ఇసుక లారీల రవాణా ..?**

**-గాల్లో కలుస్తున్న**

**ప్రయాణికులు ప్రాణాలు**

**-అనుమతి లారీలు తక్కువ ..**

**అడ్డదారిలో ఎక్కువ**



*తాడ్వాయి, ప్రభాతవార్త :*
ఏజెన్సీ ప్రాంతంలోని గోదావరి నది ఇసుక ఓవర్‌లోడ్‌తో ఇసుకను లారీల్లో రవాణా చేస్తూ దర్జా దందా సాగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అడ్డూ అదుపు లేకుండా ఇసుక లారీలు రవాణా చేస్తున్నారు. నిమిషానికి 100 లారీల వంతున రైలును తలపించే విధంగా లారీలు పోతున్నాయి. తాడ్వాయి నుండి మొదలుకుని పసరా వరకు ఇసుక లారీలు ఢీ కొని రోజుకో యాక్సిడెంట్ అవుతున్నాయి. రోడ్డు వెంబరి ప్రమాదాలు జరిగినప్పుడెల్లా ప్రయాణికులు దుర్మరణం చెందుతున్నారు. రోడ్డు వెంబడి రక్తం ఏరులై పారుతుందని అంటున్నారు. రక్తం మోడుతున్న హైవేరోడ్డు దారులు వలనే పసరా నుండి ఏటూరం గల రోడ్డు మారిందని అంటున్నారు. రెండు రోజుల ఒకసారి లారీలు ఢీకొని ప్రమాదాలు జరిగి మృత్యువాత పడుతున్నారు. తాడ్వాయి నుండి పసరా దాకా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. జిల్లా అదికారులు పట్టించుకుని ఇసుక లారీలను నియంత్రించిన దాఖలాలు లేవంటున్నారు. జిల్లా అధికారుల కన్నుసన్నల్లోనే లారీల రవాణా సాగుతుంది. మంగళవారం పసరాలో పోలీసులు పట్టుకుని 10 లారీలను సీజ్ చేశారు. చాలావరకు లారీలు ఓవర్‌లోడ్‌తో పోవడం, అనుమతి ఉన్న లారీలు తక్కువ, అడ్డదారుల్లో వెళ్ళేవి ఎక్కువగాను ఉండడంతో పసరా పోలీసులకు అనుమానం వచ్చింది. సాయంత్రం 4 గంటలకు వెంబడించడంతో 10 లారీలు చిక్కాయి. ఇదేకాకుండా ఇక చాలా లారీలు ఇలాగే వెళ్తున్నట్లు అనుమానాలు వస్తున్నాయి. ఇసుక లారీలు ఢీకొని తాడ్వాయిలోని పసరాకు చెందిన యువకుడు దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. అయినప్పటికి కూడా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదంటున్నారు. లారీకు 10 బకీట్ల వంతున ఇసుకను అధికంగా పోసుకుని లక్షలాది రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. రోడ్డు దాటాలంటేనే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని దాటాల్సి వస్తుందని అంటున్నారు. రోడ్డు దాటుతున్న క్రమంలో లారీలు తగిలిందంటే ప్రాణాలు పోవాల్సిందేనని అంటున్నారు. ఇప్పటికైనా ఇసుక లారీలను నియంత్రించి ప్రజలు సుఖంగా ప్రయాణించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ములుగు వార్త

## క్రీడాకారుల బస్సును ప్రారంభించిన ఎస్పీ

*ములుగు, నవంబర్ 2, ప్రభాతవార్త :*




ఇటీవల జరిగిన గిరిజన క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులను ములుగు జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన విహారయాత్రకు బుధవారం పంపించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు వెళ్లే బస్సును ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు.

## గ్రంథాలయం చైర్మన్‌కు డీఈఓ సన్మానం

*ములుగు, నవంబర్ 2, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా గ్రంథాలయం చైర్మన్‌గా పోరిక గోవింద్ నాయక్ నియామకంతో జిల్లా విద్యాశాఖాధికారి జి. పాణిని ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం సిబ్బంది బుధవారం శాలువాతో సన్మానం చేశారు. ములుగు జిల్లాకు మొట్ట మొదటి గ్రంథాలయం చైర్మన్‌గా నియమించడం సంతోషకరమని శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు గ్రంథాలయాలను అందుబాటులో తేవాలని డీఈఓ కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కో ఆర్డినేటర్లు బద్దం సుదర్శన్ రెడ్డి, సాంబయ్య, రాజు, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్, కార్యాలయం సిబ్బంది కిరణ్, శ్రీను, విక్రం, ట్రస్మా ములుగు అధ్యక్షులు పోశాల వీరమల్లు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్మన్‌పై దాడిని ఖండించిన మల్లికార్జున్

*ములుగు, నవంబర్ 2, ప్రభాతవార్త :*



మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో ఉన్న ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ బిజెపి నాయకులు చేసిన దాడిని మలిదశ తెలంగాణ ఉద్యమ కారుడు, ములుగు జిల్లా అధ్యక్షులు గజ్జి మల్లికార్జున్ బుధ వారం ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా పలిమల గ్రామం ఇంచార్జీగా ములుగు జడ్పీ చైర్మన్ వ్యవహరిస్తుండగా టిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఉన్న స్పందనను చూసి బిజెపి ఓర్వలేక దాడులకు పాల్పడిందని ఆయన అన్నారు. ఇలాంటి దాడులు ఎన్ని చైసిన టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపును అడ్డుకోవడం బిజపిని సాధ్యం కాదని ఆయన అన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగు చేపట్టే విధంగా రైతాంగాన్ని ప్రోత్రహించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక




**మహబూబాబాద్, ప్రభాతవార్త:** జిల్లాలో ఆయిల్‌ఫామ్ తోలట పెంపకానికి అన్ని విధాల అవకాశాలు ఉన్నందున స్థిరాదాయాన్ని కల్పించే ఆయిల్‌ఫామ్ సాగును చేపట్టే విధంగా రైతాంగాన్ని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయిల్‌ఫామ్ తోటల సాగుపై రైతులను ప్రోత్సహించే కార్యక్రమాన్ని ఉద్యానవన శాఖ వ్యవసాయ శాఖలో సంయుక్తంగా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 16 మండలాల్లో ఆయిల్ ఫామ్ తోట సాగుకు 69565 ఎకరాలకు అవకాశం ఉందన్నారు. నేటివరకు 2545 ఎకరాలు సాగు చేపట్టడం జరిగిందన్నారు. మిగిలిన 4162 ఎకరాలలో సాగు చేపట్టేందుకు రైతులను ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం నుండి ఆయిల్ ఫామ్ సాగు కాపుకొచ్చే వరకు మూడు సంవత్సరాలకు గాను అంతర్ పంటలు వేసుకోవచ్చని అంతేకాకుండా 21 వేయి సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్పును మంజూరు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖాధికారి ఛత్రునాయక్, ఉద్యానవన శాఖాధికారి సూర్యనారాయణ, వ్యవసాయ సహాయ సంచాలకులు, వ్యవసాయాధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త తరహాలో సైబర్ నేరాలు

### – జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్

**మహబూబాబాద్, నవంబర్, 02, ప్రభాతవార్త:**



ఇటీవల కాలంలో సైబర్ నేరాలలో భాగంగా 3జి నుండి 4జి, 5జికి నెట్‌వర్క్ మార్పులు చేస్తామని సైబర్ నేరగాళ్ల మోసాలకు పాల్పడుతున్నారని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. దేశంలో 5జి నెట్‌వర్క్ అందుబాటులోకి రావడం జరిగిందని, అయితే ఇది కేవలం కొన్ని పట్టణాలకు మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉందని మన జిల్లాలో రావడానికి సమయం పడుతుందని తెలిపారు ఇది గుర్తు పెట్టుకొని ఎవరైనా 5జి నెట్‌వర్క్‌లోకి మారుస్తామని చెపితే ప్రజలు ఇలాంటి మాటలు నమ్మొద్దని తెలిపారు. 5జి నెట్‌వర్క్ యాక్టివేట్ కావాలంటే మీకు 5జి సిమ్ లేదా 5జి మొబైల్ ఉండాలని, అదే విధంగా ఎవరైనా మీకు మెసేజ్ చేసిన లేక ఫోన్ చేసి నెట్‌వర్క్ మారుస్తామని చెప్పిన నమ్మకూడదు. అట్లే మీకు పంపించే మెసేజ్‌లో బ్లూకలర్‌లో ఒక లింక్ పంపించి అందులో మీ ఆధార్‌కార్డు, బ్యాంకు వివరాలు నమోదు చేయమని అడుగుతారు. దానికి సంబంధించిన ఓటిపి నెంబరు ఒకవేళ మీరు వారికి చెపితే మీ ఖాతాలో నుండి డబ్బులు పోతాయి. అంతేకాకుండా మీ సిమ్‌ను బ్లాక్ చేసి నేరగాళ్లు మీ పేరుతో అదే సిమ్‌ను యాక్టివేట్ చేసుకొని దుర్వినియోగం చేసుకొని నేరాలకు పాల్పడుతూ ఉంటారు. కావున మీ సిమ్‌పైన ఉండే 19 డిజిట్లను ఎవరితో ఎట్టిపరిస్థితులలోనైనా చెప్పకూడదు. ఒకవేళ ఇటువంటి నేరాలు మీకు జరిగి సైబర్ నేరస్తుల చేతిలో మోసపోయినట్లయితే వెంటనే గంట వ్యవధి కాలంలోనే ఎన్‌సిఆర్‌పి పోర్టల్‌లో లేదా హెల్ప్ లైన్ నెం. 1930 లేదా డయల్ 100, 112కు కాల్ చేసి మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించండి. వారి యొక్క ఖాతా లావాదేవీలను నిలిపివేసి మన సొమ్ము మనకు అందించే అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోటీ క్రీడలకు కాటాపురం విద్యార్థి

- బాస్కెట్‌బాల్ జూనియర్ విభాగంలో ఛాంపియన్ రాష్ట్రజట్టుకు కెప్టెన్
- స్వగ్రామానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన పాలకుర్తి రేవంత్
- ఆణిముత్యంను సన్మానించిన ములుగు కళాశాల ప్రిన్సిపల్
- జిల్లాకే వన్నె తెచ్చిన పాలకుర్తి మధు, శ్రీకళ తనయుడు
- గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి దాక ప్రశంసలు

**తాడ్వాయి, ప్రభాతవార్త :** ఏజెన్సీ ప్రాంతమైన తాడ్వాయి మండలంలోని కాటాపురంకు చెందిన పాలకుర్తి రేవంత్ అనే విద్యార్థి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక కావడం ప్రశంసల జల్లు కురుస్తుంది. మారుమూల ప్రాంతానికి చెందిన ఈ గ్రామం నుండి నిరుపేద కుటుంబానికి చెందిన పాలకుర్తి రేవంత్ చదువులో ప్రతిభ కనపర్చి ఆటల్లో ఆణిముత్యం వలె వెలిగి రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడం పట్ల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, విద్యాభోధన చేసిన ఉపాధ్యాయులు ప్రశంసించారు. పంజాబ్ రాష్ట్రంలో జరిగిన బాస్కెట్‌బాల్‌కు ఎంపిక కావడం ఎంతో అదృష్టమని అధికారులు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో




ఎంపిక కావడం మామూలు విషయం కాదంటున్నారు. బుధవారం రోజున అంతర్జాతీయ స్థాయికి రావాలని ఢిల్లీకి చెందిన కోచ్, ఉపాధ్యాయులు విద్యార్థిని పిలిచారు. ఈ క్రమంలో పాలకుర్తి రేవంత్ తల్లిదండ్రులు మధు, శ్రీకళ వారి తనయుడిని ఢిల్లీకి సాగనంపారు. క్రీడల్లో ప్రతిభ కనపరిచి స్వగ్రామానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని కోరారు. అంతేకాకుండా ములుగు జిల్లాకే వన్నె తెచ్చాడని పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు. ఢిల్లీకి వెళ్ళిన పాలకుర్తి రేవంత్ గురువారం రోజున కోచ్ వెంబడి వెళ్తూ పంజాబ్‌లో జరిగే క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. జిల్లా కలెక్టర్ సైతం ఈ విషయం తెలుసుకుని పాలకుర్తి రేవంత్‌ను అభినందించారు.

## హైస్కూల్ నూతన భవనాన్ని పరిశీలించిన కలెక్టర్



**పర్వతగిరి, నవంబర్ 2, ప్రభాతవార్త**

పర్వతగిరి మండల కేంద్రంలోని హైస్కూల్ నూతనంగా నిర్మాణం చేపడుతున్న భవనాన్ని అడీషనల్ కలెక్టర్ శ్రీవాత్సవ కోట బుదవారం పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి పలు రికార్డులను పరిశీలించి రెవిన్యూకు సంబందించిన పలు విషయాలను తహసీల్దార్ కోమిని అడిగి తెలుసుకున్నారు.

## అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు



**భూపాలపల్లి, నవంబర్ 02, ప్రభాతవార్త**

అటవీ భూముల ఆక్రమణకు పాల్పడితే అటవీ సంరక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా వెల్లడించారు. పోడు భూముల సమస్యల పరిష్కారంలో భాగంగా గ్రామాల్లో సర్వే చేపడుతున్న నేపద్యంలో అటవీ భూముల ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందుతుందని, దీనిపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని సంబందిత శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో స్థానిక అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, జిల్లా అటవీ అధికారిణి లావణ్యలతో కలసి పోలీస్, రెవిన్యూ, ఫారెస్ట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా పరిధిలో 92 గ్రామాల పరిధిలో 174 ఆవాసాలలో ప్రజల నుంచి 25 వేల ధరఖాస్తులు స్వీకరించామని, ఇప్పటి వరకు 50 శాతం సర్వే పూర్తయిందని, నవంబర్ 30 నాటికి మిగతా సర్వేను పూర్తిచేయాలని ఆదేశించారు. 2004 డిసెంబర్ కంటే ముందు సాగు చేసుకుంటున్న గిరిజనులకు, మూడు తరాల పాటు సాగు చేసుకుంటున్న గిరిజనేతరులకు పట్టాలు అందించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుందని అన్నారు. 42 సమస్యాత్మక ప్రాంతాల్లో రెవిన్యూ, అటవీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా పర్యటించి నిభందనల ప్రకారం ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

## ఉత్పత్తి పెంపు సమిష్టి భాద్యత

### సింగరేణి జీఎం బళ్లారి శ్రీనివాసరావు

**భూపాలపల్లి, నవంబర్ 02, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలో బొగ్గు ఉత్పత్తి పెంపునకు ఉద్యోగులు సహకరించాలని, సమిష్టి కృషితో యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించటం జరుగుతుందని సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక జీఎం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలోని అండర్ గ్రౌండ్ గనులతో పాటు ఓపెన్‌కాస్టు గనులలో ఉత్పత్తిని పెంచుటకు ప్రణాళికలను సిద్దం చేసి దశలవారిగా అమలు చేస్తున్నామని, త్వరలో మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఉత్పత్తి సామార్థ్యంను పెంచుటకు సంస్థలో పని చేస్తున్న ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ప్రధానంగా భూపాలపల్లి ఏరియాలో గైర్హాజర్ శాతం ఎక్కువగా ఉందని, దానిని అధిగమించుటకు చర్యలు చేపట్టామన్నారు. విధులకు హాజరు కాని కుటుంబాలను పిలిచి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, వారు హాజరు అయ్యేందుకు ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమంను చేపట్టామన్నారు. గత అక్టోబర్ నెలలో భూపాలపల్లి ఏరియా గనులలో 4.90 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాల్సి ఉండగా 1.87 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి కేవలం 38 శాతం నమోదు చేయటం జరిగిందని అన్నారు. గత నెలలో కేటికే 1లో 26 వేల టన్నులకు గాను 18309, కేటికే 5లో 32 వేలకు గాను 15177, కేటికే 6లో 19 వేలకు గాను 10,246, కేటికే 8లో సింగరేణి 15 వేలు చేయాల్సి ఉండగా 10556, ఆఫ్ లోడింగ్‌లో 23 వేలు టన్నులు ఉత్పత్తి చేయాల్సి ఉండగా 3022 టన్నులు చేయటం జరిగిందన్నారు. అండర్ గ్రౌండ్ గనులలో 1,15,000 టన్నులకు గాను 57310 ఉత్పత్తి చేశామని, కేటికే ఓసీపీ 2లో 1,50,000 టన్నులకు గాను 84,167, కేటికే ఓసీపీ 3లో 2,25,000కు గాను 46233 టన్నుల ఉత్పత్తి జరిగిందన్నారు. అక్టోబర్ నెలలో 15 రోజులు ఓసీపీలలో పలు సమస్యల మూలంగా ఓబి, బొగ్గు ఉత్పత్తి పనులు నిలిచినందున ఉత్పత్తి శాతం గణనీయంగా పడిపోయిందని అన్నారు. ఇదిలా ఉండగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఎప్రిల్ నుండి అక్టోబర్ వరకు 24,40,000 టన్నులు ఉత్పత్తి చేయాల్సి ఉండగా 13,18,663 టన్నుల ఉత్పత్తి నమోదు చేసి 54 శాతం జరిగిందని వెల్లడించారు. ఎస్‌డిఎల్ పని గంటలను పెంచటానికి కృషి చేయాలని, గైర్హాజర్ శాతంను తగ్గించాలని, అధికారులు, కార్మికులు తప్పనిసరిగా వర్కింగ్ పర్మిషన్ వంటి నియమ నిభందనలు పాటిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తికి సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్‌ఓటుజిఎం విజయప్రసాద్, ఏజిఎం జోతి, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బోడ శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.



## లక్ష్మీదేవిపేటలో విద్యుత్ లైన్‌కు మరమ్మతులు

### వార్త స్పందన

**వెంకటాపూర్, నవంబర్ 2, ప్రభాతవార్త :** మండలంలోని లక్ష్మీదేవిపేటలో విద్యుత్ అధికారులు ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ లైన్ మరమ్మతులు చేపట్టారు. ఇటీవల వార్త దినపత్రిక లో ప్రమాదమని తెలిసినా పట్టించుకోని విద్యుత్ అధికారులు అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనితో స్పందించిన విదు యత్ ఉన్నతాధికారులు మూడు రోజుల క్రితం మరమ్మతులు చేపట్టారు. ఒకే పోల్‌పైన రెండు ఫీడర్లు ఉండి విద్యుత్ లైన్ రోడ్ క్రాసింగ్‌లో ప్రమాదంగా ఉంది. ప్రమాదాలు జరుగకుండా రోడ్డుకు ఇరువైపుల విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు.



# పాతనేరస్థులు, రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా

## వరంగల్ పోలీస్ కమీషనర్ డా. తరుణ్ జోషి

**వరంగల్ క్రైమ్ నవంబర్ 02(ప్రభాతవార్త):**
గతంలో చట్టవ్యతిరేక కార్యకలపాలు నేరాలకు పాల్పడిన పాత నేరస్థులతో పాటు, రౌడీ షీటర్ల ప్రస్తుత కార్యకలపాలపై నిఘా పెట్టాల్సిందిగా వరంగల్ పోలీస్ కమీషనర్ అధికారులను అదేశించారు. నెలవారి సమీక్షా సమావేశంలో భాగంగా వరంగల్ పోలీస్ కమీషనర్ సెంట్రల్ జోన్ పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని బుధవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ పరిధిలో నమోదైన కేసుల ప్రస్తుత స్థితి గతులతో పాటు, కేసుల్లోని నింధితుల అరెస్ట్ కేసుల దర్యాప్తు, రికవరీ, కోర్టులో పెండింగ్ ఉన్న కేసులు వాటి స్థితి గతులపై పోలీస్ కమిషనర్ కేసుల వారిగా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. యువతను మత్తుకు బానిసలుగా మారుస్తున్న మత్తు పదార్థాల విక్రయాలను కట్టడి చేసేందుకు ప్రతి పోలీస్ అధికారి మరింత శ్రమించాల్సి వుటుందని. గంజాయి రహిత పోలీస్ స్టేషన్ గా గుర్తింపు వచ్చే విధంగా ప్రతి పోలీస్ స్టేషన్ అధికారి తమ పరిధిలో గంజాయి అమ్మకాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి పీడీయాక్ట్ కేసులను నమోదు చేయాలని సూచించారు. నేరాల నియంత్రణకై ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విజుబుల్ పోలీసింగ్ విభాగం నిరంతరం పోలీసుల గస్తీ నిర్వహించాల్సిన అవసరం వుందని తెలిపారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి అశోక్‌కుమార్, అదనపు డిసిపి కె.పుష్పా రెడ్డి, ఎసిపిలు కిరణ్‌కుమార్, శ్రీనివాస్, కలకోట గిరికుమార్, దేవిద్రాజు, తిరుమల్, తో పాటు ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్నారు.








# అప్పుల వలయంలో సర్పంచ్‌లు ఎంపీటీసీలు

## పనులు చేస్తున్నాం కానీ డబ్బులు రావడం లేదు

## సర్వ సభ్య సమావేశంలో అధికారులు ప్రతీసారీ డుమ్మా

## షోకాజ్‌నోటీలులు ఇచ్చిన మారని అధికారులు

## నేడు సర్వ సభ్యసమావేశం సక్సెస్ అయ్యేనా..?

**ప్రభాతవార్త, ఎల్కతుర్తి**

మండలకేంద్రంలో మూడు నెలలకొకసారి సర్వసభ్యసమావేశం మండల ఎంపీడీఓ కార్యాలయంలో జరుగుతున్న క్రమంలో మండల సర్వసభ్య సమావేశానికి 19 గ్రామాల నుంచి ఎంపీటీసీలు సర్పంచ్‌లు వివిధ శాఖల అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరు కావాల్సి ఉండగా ఈ సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ మేకల స్వప్న అధ్యక్షత వహిస్తున్నప్పటికీ ఎంపీడీఓ తూర్పాటి సునీత ఇద్దరు కలిసి సమావేశాన్ని నడిపిస్తున్న క్రమంలో కొందరు అధికారులు సర్వసభ్య సమావేశానికి దూరంగా ఉన్నప్పటికీ వారు నిర్లక్ష్యానికి గురై చేసిన పనులకు డబ్బులు రాక ఇబ్బందులు పడాల్సి వస్తుందని రాని అధికారులకు ఫోన్ నోటీసులు కానీ ఇతర నోటీసులు ఇవ్వాల్సి ఉండగా మరోసారి సమావేశానికి రాని అధికారులు డుమ్మా చేయడం వల్ల ఎంపీటీసీలు సర్పంచ్‌లు కూడా సమావేశానికి డుమ్మా కొటట్డం వల్ల ప్రజల సమస్యలు ఎలా తీరుతాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల సమస్యలు ఇతర వివరాలు సంబంధించినవి సర్వసభ్య సమావేశంలో అనంతరం సమస్యలను పరిష్కరించుకోవడం కోసం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసుకోగా మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా ఏర్పాటు కావడం వల్ల సమస్యలు ఎక్కడివి అక్కడే ఉంటున్నాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సర్వసభ్య సమావేశం అంటే భయం భక్తితో వస్తున్న క్రమంలో నేడు సర్వసభ్య సమావేశానికి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కొందరు సర్పంచ్‌లు ప్రజాప్రతినిధులు ప్రజలు తెలియజేస్తున్నప్పటికీ సర్వ సభ్య సమావేశాన్ని పకడ్బందీగా ఏర్పాటు చేసుకొని ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజాప్రతినిధులు ఏమి కోరుతారు ప్రజల దృష్టి అంశంపై ప్రత్యేక దృష్టి అధికారులు ఏర్పాటు చేసి సమస్యలను తీర్చినట్లయితే సభ సక్సెస్ అయ్యే విధంగా ఉంటుందనిప్రజలు తెలియజేస్తున్నారు. ఉపాధి హామీ ఈజీఎస్ పనులపై వచ్చే నిధులతోనే అప్పుల పాలవుతున్నామని ఇంకుడు గుంతలు ఆట స్థలాలు చదును వంటి పనులలో పనులు చేసిన ఉపాధి హామీ నుంచి వచ్చే నిధులపై నిర్లక్ష్యం చేస్తున్నారని వారు తెలిపారు. సర్వసభ్య సమావేశంలో నేడు జరిగిన సమావేశానికి వచ్చే ప్రజాప్రతినిధులు సర్వసభ్య సమావేశంపై అసహనం వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలియజేస్తున్నారు.






# 10 అంశాలపై ప్రత్యేక దృష్టి సారించండి

## సీడీఎంఏ డాక్టర్ సత్యనారాయణ

## వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న నగర కమీషనర్ ప్రావీణ్య



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

గ్రేటర్ మున్సిపాలిటీలకు సంబంధించిన పది అంశాలతో కూడిన ప్రోగ్రామ్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలని సీడీఎంఏ డాక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కమీషనర్‌లు, అధికారులతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమర్థవంతంగా నిర్వహించుటకు ఆయన తగు సూచనలు చేయడం జరిగింది. వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయం నుంచి కమీషనర్ ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీఎంఏ మాట్లాడుతూ బస్తీ దవాఖానాల ఏర్పాటు, హరితహారం, టీఎస్‌బీపాస్, ఎఫ్ఎస్‌టీపీల నిర్మాణం, డిజిటల్ పద్దతిలో ఇంటి నెంబర్ల కేటాయింపు, ఆధునాతన పద్ధతిలో దోభి ఘాట్‌ల నిర్మాణం, 100% ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా, సమీకృత వెజ్ నాన్‌వెజ్‌మార్కెట్ల, నిర్మాణం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని, త్వరలో మంత్రి కేటీఆర్ ఈ అంశాలపై సమీక్షించే అవకాశం ఉన్నందున పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని సీడీఎంఏ వారికి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కమీషనర్ రవీందర్ యాదవ్, డిప్యూటీ కమీషనర్లు అనిసుర్ రషీద్, శ్రీనివాస్ రెడ్డి, జోనా, సీహెచ్‌ఓ శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, ఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, డీఎంసీలు రజిత రాణి, రేణుక పాల్గొన్నారు.

# రోగులకు ఎన్‌సీడి కిట్లు పంపిణీ చేసిన వైద్య అధికారులు

**ఎల్కతుర్తి, నవంబర్ 2, ప్రభాతవార్త**

మండల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులకు ఎన్‌సీడీ మందుల కిట్లను రోగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ మేకల స్వప్న హాజరై మాట్లాడుతూ ఎన్‌సీడీ మందుల కిట్ రోగులకు తెలంగాణ ముఖ్యమంత్రిప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ప్రభుత్వ లక్ష్యంగా తెరాస ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు కడారి రాజు ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ ఇఫ్తదర్ హైమద్ కేకే జువేద్, పేషెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# బాసర ఐఐఐటి స్పోర్ట్స్ కోటాలో సీటు సాధించిన కాట్రేవుల శ్రావ్య

## శ్రావ్యను, తల్లిదండ్రులను సన్మాపించిన సర్పంచ్ గోదాల రాజిరెడ్డి



**వేలేరు నవంబర్ 2(ప్రభాతవార్త):**
వేలేరు మండలం లోని మల్లికుదుర్ల గ్రామం లో జడ్పీహెచ్స్ పాఠాశాల నుండి కాట్రేవుల శ్రావ్య బాసర ఐఐఐటి స్పోర్ట్స్ కోటా లో సీటు సాధించగా శ్రావ్యను, తల్లిదండ్రులను స్కూల్ హెచ్‌ఎం దుర్గా భవాని, యాజమాన్యం, గ్రామ సర్పంచ్ గోదాల రాజిరెడ్డి అభినందించి సన్మానించారు. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ స్పోర్ట్స్ కోటాలో శ్రావ్య సీటు సాధించాడం పాఠశాలకు, గ్రామానికి గర్వకారణం అని అలాగే విద్యార్థులు అందరూ శ్రద్ధతో సాధించాలని ఇందుకు కృషి చేసిన పి.టి సుమలతను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోవింద్ సురేష్ ఎంపీటీసీ బాల్యే వెంకటేశ్వర్లు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని శ్రావ్య ను అభినందించారు.

# నడికూడలో బీజేపి ఆద్వర్యంలో కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం

## ప్రజాభిమానాన్ని తట్టుకోలేకే ఈటెల కాన్వాయ్‌పై దాడులు



**నడికూడ, ప్రభాతవార్త:**
మునుగోడు నియోజక వర్గంలో పలిమెల గ్రామంలో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ మీద టీఆర్ఎస్ నేతల దాడికి నిరసనగా నడికూడ మండల కేంద్రంలో బిజెపి మండల కమిటి ఆద్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడులో ఓటమి భయంతోనే ఈ దాడులని అన్నారు.దాడులతో ప్రజలను భయపెట్టి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారన్నారు. ప్రజల గుండెల్లో ఉన్న నాయకులను రాళ్ళ దాడులతో చెరిపెయ్యలేరన్నారు. ఈటెలపై రోజురోజుకు పురుగుతున్న ప్రజాభిమానాన్ని చూసి తట్టుకోలేక ఈటెల కాన్వాయ్‌పై రాళ్ళ దాడి చేశారు.ప్రజలే ఈటెలను కంటికి రెప్పలా కాపాడుకుంటారని అన్నారు.ఆయన మౌనాన్ని సహనాన్ని అలుసుగా తీసుకుంటే తెలంగాణలో తెరాస గుండాలు కేసీఆర్ బానిసలు రోడ్లుమీద తిరగలేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షుడు గోగుల రాజిరెడ్డి,మండల ప్రధానకార్యదర్శి గోనెల కోటేశ్వర్, జాతీయ కౌన్సిల్ మెంబర్ మేకల రాజవీరు,జిల్లా కిసాన్ మోర్చా ప్రధానకార్యదర్శి సింగవేన రవిందర్‌యాదవ్ బీజేపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికల్ కిట్లను అర్హులు సద్వినియోగం చేసుకోవాలి

## కార్పోరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు

**హసన్‌పర్తి నవంబర్ 2(ప్రభాతవార్త):**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ప్రాథామిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మందుల కిట్లను సద్వినియోగం చేసుకోవాలని 55వ డివిజన్ కార్పోరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం భీమారంలోని ప్రాథామిక ఆరోగ్య కేంద్రంలో బి.పి షుగర్ వ్యాధి గ్రస్తులకు అందజేస్లున్న మెడికల్ కిట్లను అర్హులైన వారికి అందజేశారు. ఈ సందర్భాంగా కార్పోరేటర్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేయివచు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు, ఏ.ఎన్.ఎంలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



*జఫర్‌గడ్, నవంబరు2, ప్రభాతవార్త:* మునుగోడు నియోజకవర్గంలో పలివెల గ్రామంలో ఈటెల రాజేందర్‌పైన దాడికి పాల్పడినందుకు నిరసనగా సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాచేసిన అనంతరం దగ్ధం చేశారు. ఈసందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ అధికారం చేతిలో ఉందని సంఖ్యాబలం చూసుకుని విర్రవీగుతూ ప్రజాస్వామ్యంపైన టీఆర్ఎస్ ప్రభుత్వం దాడులుచేస్తుందని ఆరోపించారు. మునుగోడులో కాంగ్రెస్, టీఆర్ఎస్ కలిసి పోటీలో ఉండి బీజేపీ పార్టీపైన అసత్యాలు ప్రచారం చేస్తున్నాయన్నారు. నియంతృత్వం ఎక్కువకాలం నిలవదని, 2023లో బీజేపీ అధికారంలోకి వస్తుందని అప్పుడు రాజ్యాంగ ప్రకారం పాలన ఎలా ఉంటుందో నిరూపిస్తామ నా న్నరు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు తౌటి సురేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి నాగేష్, ఐలోని అంజిరెడ్డి, ఎదులపురం మదన్‌మోహన్, గడ్డం లింగస్వామి, మైనార్టీ మోర్చ మండల అధ్యక్షుడు మహ్మద్ అఫ్జల్, వడ్డేగూడెం బూత్ అధ్యక్షులు పవన్‌యాదవ్, జఫర్‌గడ్ బూత్ అధ్యక్షులు కట్ట సురేందర్, మండల నాయకులు జక్కు కృష్ణంరాజు, కోల రాజేష్, తాటికాయల విష్ణు, చీపురు అభిలాష్, కత్తుల రాకేష్, దండ్రారకుల రత్నాకర్ పాల్గొన్నారు.

**- పాలకుర్తిలో..:**

మునుగోడు నియోజకవర్గంలో మునుగోడు మండలం పలివెల గ్రామంలో బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై టీఆర్ఎస్‌పార్టీ నాయకులు చేసిన దాడికి నిరసనగా బుధవారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో టీఆర్ఎస్‌పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, నాయకులు కర్ర శ్రీనివాస్‌రెడ్డి, మారం రవికుమార్, రామారావు, వెంకన్న, శ్రీను, పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు దుంపల సంపత్, సోమేశ్వర్, రాణాప్రతాప్, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్‌ఘన్‌పూర్‌లో గరిష్టధర పలికిన పత్తి

## - క్వింటాల్‌కు రూ.8,370



*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు2, ప్రభాతవార్త:* స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో పత్తి క్వింటాల్‌కు రూ.8,370అత్యధిక ధర పలికిందని మార్కెట్‌చైర్మన్ గుజ్జరి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం 20క్వింటాళ్ల పత్తి మార్కెట్‌యార్డుకు రాగా అందులో జఫర్‌గడ్ మండలం తమ్మడపల్లి (ఐ) గ్రామానికి చెందిన ఆర్.జ్యోతి అనే మహిళ రైతు తీసుకవచ్చిన ఒకక్వింటా 20కిలోల పత్తిని ఐశ్వర్య ట్రేడర్స్ వారు కొనుగోలు చేయగా గరిష్టంగా ధర 8,370రూపాయలు అత్యధిక ధర పలికింది. ఎంఎస్‌పి 6,380ఉండగా, వరంగల్ మార్కెట్‌లో రూ.7,900 అత్యధిక ధర ఉండగా వరంగల్ మార్కెట్ ఉన్న రేటుకంటే స్టేషన్‌ఘన్‌పూర్ మార్కెట్‌లో అత్యధికంగా ధరపలకడం చాలా శుభపరిణామం అన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా తమపత్తిని మార్కెట్‌యార్డుకు తీసుకవచ్చి అత్యధిక ధర పొందాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది, హమాలీలు, దడువాయిలు, రైతులు, వ్యాపారులు పాల్గొన్నారు.

# విద్యార్థులపట్ల శ్రద్ధ వహించాలి: ఆర్డీవో



*స్టేషన్‌ఘన్‌పూర్, ప్రభాతవార్త:* మండలంలోని నమిలిగొండ గ్రామశివారున గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆర్డీవో కృష్ణవేణి, తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్ బుధవారం తనిఖీ చేశారు. విద్యాలయ పరిస రాల పరిశుభ్రతను వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. చదువులోగాని ఆరోగ్యవిషయంలో గానీ ప్రతీ విద్యార్థినిపై ప్రత్యేకశ్రద్ద వహించాలని ఆర్డీవో ఈసందర్భంగా ఎస్వో రేణుకకు సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఉండాలంటే మరుగుదొడ్లు, వంటగది శుభ్రంగా ఉంచాలని, ముఖ్యంగా మురుగునీరు నిలిచిపోవడం వలన దోమలుపెరిగిపోయి టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూజ్వరాలు ప్రభలి విద్యార్థులు అనారోగ్యం పాలవుతారని పేర్కొన్నారు. ఒకవేళ విద్యార్థినీలు ఎవరైనా అనారోగ్యంగా ఉన్నట్లు గమనించినా వెంటనే వైద్యునితో చికిత్స చేయించాలని ఉపాధ్యాయ సిబ్బందికి సూచనలు చేశారు. ఆహారం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యాలయ ఎస్ఓకు తెలిపారు.

## పంటకోత ప్రయోగాలకు రైతులు సహకరించాలి

*పాలకుర్తి, నవంబరు2, ప్రభాతవార్త:*

గ్రామాలలో రైతులు పంటకోత ప్రయోగాలకు సహకరించాలని జిల్లా వ్యవసాయాధికారి వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని ఎల్లరాయిని తొర్రూరు గ్రామంలో పంటకోత ప్రయోగాలను పరిశీలించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ పంటకోత ప్రయోగాల వల్ల రైతులకు అధిక దిగుబడి వస్తుందన్నారు.

ఒక గ్రామంలో పంటకోత ప్రయోగం వలన దిగుబడిని అంచనా వేయొచ్చని తద్వారా రాష్ట్ర జిల్లా మండలస్థాయిలో పంటకోత ప్రయోగాల వలన దిగుబడిని అంచనా వేయచ్చని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఏడీఏ పరుశరాం, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## విద్యా ఉపాధి కోసం డీవైఎఫ్ఐ పోరాటం

*పాలకుర్తి, నవంబరు2, ప్రభాతవార్త:*

అందరికి విద్యా ఉపాధికోసం డీవైఎఫ్ఐ పోరాటం చేస్తుందని సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు అన్నారు. డీవైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలో జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగం పోరాటం పురోగతి ఆశయంతో యువతలో చైతన్యం నింపడమే లక్ష్యంగా పనిచేస్తుందని, సమాజంలో ఉన్న సమానతలు తొలగించడంకోసం ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ స్పందించడానికి సిద్ధంగా ఉండు అనే చేగువేరా నినాదంతో దేశంలో యువత సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. పాలకులు అనుసరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో డీవైఎఫ్ఐ చేస్తున్న పోరాటాల్లో యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వై.వెంకటేశ్, నరేష్, విష్ణు, జి.దిలీప్, శ్రీనివాస్, రాజేష్, ఎండి.నబీ, రాజు అరవింద్, ప్రశాంత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బసిరెడ్డిపల్లి కార్యదర్శి సస్పెండ్

*బచ్చన్నపేట,నవంబరు2, ప్రభాతవార్త:*

మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామ వాసి కుక్కసావుపద్మ బీడీల పెన్షన్ అవకతవలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా మంగళవారం ఉన్నతాధికారులు విచారణ జరిపి బుధవారం బచ్చన్నపేట మండలం బసిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న పర్శరాములును సస్పెండ్ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

## అవగాహన సదస్సులో అధికసంఖ్యలో పాల్గొనాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు2, ప్రభాతవార్త:*



ఆర్ఈసీ ఫార్మేషన్‌డే సందర్భంగా గురువారం డివిజన్‌కేంద్రంలోని విద్యుత్ సబ్‌డివిజన్ కేంద్రంలో విద్యుత్ వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని విద్యుత్‌శాఖ డీఈఈ ఎం.హుస్సేన్‌నాయక్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈసదస్సులో ఏవిధంగా విద్యుత్‌ను ఉపయోగిస్తే వినియోగదారులకు తక్కువ బిల్లు వస్తుంది, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలపై అవగాహన కలి ్పంచడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆటోమెటిక్ స్టార్టర్లు తొలగించడం వాటి స్థానే విద్యుత్ కెపాసిటర్ ఏర్పాటుపై అవగాహనతోపాటు ట్రాన్స్‌ఫార్మర్ సేవల పరిమితి దాని మార్పిడి గురించి వినియోగదారులకు అడిగే హక్కు ఉందని తెలియచేస్తామన్నారు. విద్యుత్ బిల్లులు ఎక్కువగా వచ్చిన లో ఓల్టేజి గురించి స్థానిక సబ్‌డివిజన్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలియపరుస్తూ అవగాహన కల్పిస్తామన్నారు. ఈ అవగాహన సదస్సులో విద్యుత్ వినియోగదారులు అధికసంఖ్యలో పాల్గొనాలని డీఈఈ కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీఈలు జి.సత్యనారాయణ, పాలకుర్తి ఏడీఈ బి.శ్రీధర్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# జనగామ వార్త



## ఎఐసిసి చీఫ్ ఖర్గేను కలిసిన కొమ్మూరి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేని మర్యాదపూర్వకంగా కలిసినట్లు మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ సభ్యుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన మల్లిఖార్జున ఖర్గేను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి చార్మినార్ జ్ఞాపికను అందచేసి శుభాకాంక్షలు తెలియచేసినట్లు ఆయన తెలిపారు.

## లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ఉచితకంటి ఆపరేషన్లు

*జనగామ, నవంబరు2, ప్రభాతవార్త:*



లయన్స్‌క్లబ్ ఆఫ్‌జనగామ ఆధ్వర్యంలో 17మందిని ఆపరేషన్ నిమిత్తం హైదరాబాద్‌లోని ఎంఎస్‌రెడ్డి లయన్స్ ఆస్పత్రికి పంపించడం జరిగిందని డిస్ట్రిక్ట్ గవర్నర్ లైజన్ ఆఫీసర్ లయన్ కృష్ణ జీవన్ బజాజ్ తెలిపారు. మా లయన్స్ భవనంలో ప్రతీరోజు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ప్రతీరోజు కంటి పరీక్షలు చేసి ప్రతీ బుధవారం ఆపరేషన్లకోసం హైదరాబాద్‌కు పంపించి ఉచితంగా ఆపరేషన్లు చేయించిన అనంతరం తిరిగి జనగామకు తీసుకరావడం జరిగిందన్నారు. అలాగే బుధవారం వైఎస్ఎస్ఆర్ లయన్స్ భవన్ వద్ద ఉచిత మధుమేహ శిబిరం ఏర్పాటుచేసి 90మందికి పరీక్షలు చేయగా అందులో 15మందికి మధుమేహ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ జనగామ అధ్యక్షుడు లయన్ కుతాటి ఉప్పలయ్య, రీజియన్ చైర్మన్ లయన్ గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, లయన్ ఎడమ సంజీవరెడ్డి, పూర్వ జోన్‌చైర్మన్ లయన్ తీరుపల్లి కృష్ణారెడ్డి, తొడుపునూరి వెంకట్‌నారాయణ, కార్యదర్శి చిదురాలబాబు, ఎడమ మోహన్‌రెడ్డి, ఆస్పత్రి సిబ్బంది అనిత, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి మృతి తీరని లోటు



*లింగాలఘణపురం, నవంబరు2, ప్రభాతవార్త:*

లింగాలఘణపురం మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన మాజీ టీడీపీ ఉమ్మడి రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ శివరాత్రి స్వామి మరణించగా రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చిట్ల ఉపేందర్‌రెడ్డి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. స్వామికుటుంబానికి అండగా ఉంటామని ఆయన తెలిపారు. పరామర్శించిన వారిలో నెల్లుట్ల గ్రామశాఖ రైతు సమన్వయ అధ్యక్షుడు జెన్నుతుల సుధీర్‌రెడ్డి, నెల్లుట్ల గ్రామ మాజీ సర్పంచ్ గాడిపెల్లి శ్రీనివాస్, వనపర్తి గ్రామ సర్పంచ్ ఉంగరాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ మృతదేహంతో ఆందోళన

*బచ్చన్నపేట,నవంబరు2, ప్రభాతవార్త:*

మండలంలోని గోపాల్‌నగర్‌లో మండల టీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీపీ పస్తం మహేష్ మృతిచెందగా మృతదేహంతో బుధవారం ఆందోళన జరిపారు. బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మాజీ ఎంపీపీ మహేష్ మృతిచెందడానికి కారణం మాజీ సర్పంచ్‌యేనని ఆరోపిస్తూ మహేష్ మృతదేహంతో ఆయన ఇంటిముందు వేసి ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఇరువైపులా పెద్దమనుషుల సమక్షంలో చర్చలుజరిపి ఆందోళన విరమిపంచేయించారు.

# కాటారం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**-అధ్యక్షునిగా చీర్ల శ్రావణ్ కుమార్**

**-ప్రధాన కార్యదర్శిగా అరిగెల జనార్ధన్**

కాటారం, నవంబర్ 2, ప్రభాతవార్త





కాటారం మండల ప్రెస్ క్లబ్ ఎన్నికలను బుధవారం కాటారం మండలకేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్‌లో అడ్‌హక్ కమిటీ కన్వీనర్ కొట్టె శ్రీశైలం, సభ్యులు ఎంఎల్ఎన్ మూర్తి, ఈర్నాల సుమన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్నికలకు ముఖ్య అతిధిగా సీనీయర్ పాత్రికేయులు జనంసాక్షి బ్యూరో ఇంచార్జ్ సట్ల మురళీ కృష్ణ, టియుడబ్ల్యుజే(హెచ్-143) జిల్లా ఉపాధ్యక్షులు గాదె రమేష్ హాజరయ్యారు. పాత్రికేయుల సమస్యల సమావేశం అనంతరం ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షునిగా నారమల్ల సారయ్య, అధ్యక్షునిగా చీర్ల శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షునిగా పెండ్యాల రంజిత్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా అరిగెల జనార్ధన్, కోశాధికారిగా గంట దేవదాస్, సంయుక్త కార్యదర్శిగా ఇంతియాజ్ బేగ్, కార్యవర్గ సభ్యులుగా పాడి రమేష్, సిరిసిల్ల నరేష్, కాయిత తిరుపతి, మంత్రి రాజబాబు, వంగల దేవేందర్‌లను ఎన్నుకున్నారు. అదేవిధంగా సీనీయర్ జర్నలిస్టు వేముల బొర్రాజు ప్రెస్‌క్లబ్ బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ముఖ్య అతిధిగా హాజరైన సట్ల మురళీ కృష్ణను ప్రెస్‌క్లబ్ కార్యవర్గం శాలువాతో ఘనంగా సన్మానించింది. కార్యవర్గం ఎన్నికల అనంతరం కాటారం మండలకేంద్రంలోని ప్రదాన కూడలి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడలిలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో దావు రాంరెడ్డి, గైని రమేష్, కారెంగల సమ్మయ్య, బత్తుల మహేష్, జనగామ కార్తీక్ రావు, బాసాని రాజబాపు, మెండ మల్లేష్, గోనె సుధాకర్, కట్ల రవి, మధిర రమేష్, పెండ్యాల సత్యనారాయణ, చిర్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.






## అక్షరను ఆశీర్వదించిన గ్రంధాలయ చైర్మన్

భూపాలపల్లి, నవంబర్ 02, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని ఫక్కిర్‌గడ్డకు చెందిన పబ్బాకవితశ్రీధర్‌గౌడ్ అమ్మాయి అక్షర వస్త్రాలంకరణ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ పాల్గొని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో 29వ వార్డు కౌన్సిలర్ చల్లూరి మమతకమలాకర్, ఆలయ కమిటీ డైరెక్టర్ గురిజాల శ్రీను, నాయకులు మోతే రాజు, గౌడ సంఘం నాయకులు గుర్రం సతీష్, ఆముదాల వెంకటస్వామి, కొత్తూరు శ్రీనివాస్, కోల సాయి పాల్గొన్నారు.

## బీజేపి నాయకులు అరెస్ట్

కాటారం, నవంబర్ 02, ప్రభాతవార్త



మునుగోడు ఎన్నికల ప్రచారంలో ఈటెల రాజేందర్‌పై టిఆర్ఎస్ దాడి చేయటాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించిన బీజేపి నాయకులను బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిరసన చేపట్టిన నాయకులను పోలీసులు అరెస్ట్ చేయటాన్ని బీజేపి నాయకులు బొమ్మన భాస్కర్‌రెడ్డి ఖండించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గం తిరుపతి, పాగ రంజిత్‌కుమార్, బండం మల్లారెడ్డి, సకినారం శ్రీహరి, మం త్రి సునిల్, వేముల లింగయ్య, ఉడుముల వెంకట్‌రెడ్డి, అయిత మదుసూదన్‌రెడ్డి, మల్కా మదుసూదన్‌రావు, పాముల రాజయ్య, గంట రాంచందర్, తోకల బాలయ్య పాల్గొన్నారు.

## మృత కుటుంబానికి పరామర్శ

కాటారం, నవంబర్ 02, ప్రభాతవార్త



మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన భూపల్లి సంజీవ్ కుటుంబాన్ని బుధవారం టిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ యూత్ ప్రసిడెంట్ భూపల్లి రాజు, దన్వాడ పార్టీ యూత్ అధ్యక్షుడు బోడ ఏడుకొండలు, భూపల్లి రాకేష్, నారా ప్రవీణ్, నాగరాజు, రవి, మొగిలి తదితరులు పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని ప్రకటించారు.

## మునుగోడులో భారీ మెజార్టీతో గెలుస్తాం

మొగుళ్లపల్లి, నవంబర్ 02, ప్రభాతవార్త



మునుగోడు ఉప ఎన్నికల్లో 30 వేల భారీ మెజార్టీతో బీజేపి అభ్యర్థి విజయం సాధిస్తారని బీజేపి నియోజక వర్గ కన్వీనర్ మోరే రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఈటెల రాజేందర్‌పై టిఆర్ఎస్ పార్టీ దాడిని నిరసిస్తూ మండల పార్టీ అద్యక్షుడు చెవ్వ శేషగిరి ఆద్వర్యంలో సీఎం కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడులో ఎలాగైనా ఓడిపోతామనే భయంతో ఈటెల రాజేందర్‌ను హత్య చేయాలనే కుట్రలో భాగంగానే దాడిచేయటం జరిగిందని అన్నారు. టిఆర్ఎస్ ఓటమి తప్పదని అన్ని సర్వేలు తేలిపోయిందనే అభద్రత భావంతో దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కుమ్మరి సారయ్య, జిలా ్ల కార్యదర్శి అన్నం శ్రీనివాస్, నాయకులు బండారి రవీందర్, బండారి శ్రీనివాస్, లోకబోయిన తిరుపతి, భాస్కర్, రాజేశం, రవీందర్‌రావు, సమ్మయ్య, కిషన్‌రావు, రేపాల శ్రీనివాస్, తిప్ప రాజు పాల్గొన్నారు.

## దాతల ద్వారా ఆటవస్తువుల పంపిణీ

కాటారం, నవంబర్ 02, ప్రభాతవార్త

మండలంలోని జాదారావుపేట ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు దాతల ద్వారా ఆటవసు_్తవులు, మ్యాట్‌లను బుధవారం పంపిణీ చేశారు. దాతలైన బుడమూరు అభిషేక్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పాఠశాల విద్యార్థుల ఉన్నతి కోసం తన వంతు సహకారం అందించారు. పిల్లలు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశ్యంతో పాటు చెట్ట కింద కూర్చుంటున్న వారి కోసం మ్యాట్‌లను అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మల్హర్ రావు, నవంబర్ 02, ప్రభాతవార్త



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కొయ్యూరు ఎస్ఐ తనుగుల సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన తాడిచర్లలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తెలియని సైట్లను క్లిక్ చేయవద్దని, ఫేక్ ఫేస్‌బుక్ అకౌంట్, ఫ్రెండ్ రిక్వేస్ట్, ఓటీపీలు పంపి డబ్బులను లాగడం, లోన్ యాప్‌ల ద్వారా జరుగుతున్న మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరాల గురించి తెలిస్తే 1930కి సమాచారం అందించాలని సూచించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

మహాముత్తారం, నవంబర్ 2, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలోని నిమ్మగూడెం గ్రామంలో ఇటీవల మరణించిన ఆకుదారి కొమురయ్య కుటుంబ సభ్యులను బుధవారం టిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసినట్లు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు తెలిపారు. అనంతరం 50కేజీల బియ్యంను అందజేసినట్లు తెలిపారు. వారితో పాటు టిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు జాటోత్ జైపాల్ నాయక్, మహాముత్తారం మండల ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి మేడిపల్లి సతీష్, నిమ్మగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు జాడీ రాజేష్, పిల్లి నాగయ్య, భూక్య లచ్చు నాయక్, ఆవుల రాజేందర్, మీనాజీపేట గ్రామశాఖ అధ్యక్షుడు మూడెత్తుల రవి, మేడిపల్లి రజనీకాంత్, వావిల్ల సుమన్ ఉన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఫిట్ ఇండియా ఫ్రీడమ్ రన్

*మొగుళ్ళపల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త*




మండలంలోని మొట్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆద్వర్యంలో బుదవారం పీట్ ఇండియా ప్రీడమ్ 3కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఏన్‌సిసి అధికారి జి.రాజయ్య మాట్లాడుతూ..గత మూడు సంవత్సరాలు గా పీట్ ఇండియా ప్రీడమ్ రన్ కార్యాక్రమాన్ని పాఠశాల విద్యార్థులచే నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం తప్పని సరిగా చేమాలని,యువత ఆరోగ్యంగా ఉంటేనే దేశం అన్ని రంగాల్లో అబివృద్ధి చెందుతుందన్నారు పాఠశాల విద్యార్థులు విజయ్,సుశాంత్,అఖిల,ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం దిష్టిబొమ్మను దహనం



*భూపాలపల్లి, నవంబర్ 02, ప్రభాతవార్త*

బీజేపి ఎంఎల్ఏ ఈటెల రాజేందర్‌పై టిఆర్ఎస్ నాయకులు రాళ్లతో దాడి చేయటాన్ని నిరసిస్తూ బీజేపీ ఆద్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసిన నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి తదనంతరం విడుదల చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎరుకల గణపతి, దొంగల రాజేందర్ మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని భావించి బీజేపీ నాయకులపై దాడికి పాల ్పడటం సిగ్గు చేటని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బట్టు రవి, కంబాల రాజయ్య, మాచనిపల్లి రవీందర్, సుర మహిపాల్, నాంపల్లి కుమార్, అక్కపల్లి కోమురయ్య, మంద మహేష్, గట్టు శ్రీనివాస్, దాసారపు రమేష్, హరీష్, రాజు, శ్రావన్‌కుమార్ పాల్గొన్నారు.

## సెక్యూరిటి గార్డుపై కేసు నమోదు చేయాలి

*భూపాలపల్లి, నవంబర్ 02, ప్రభాతవార్త*

కులం పేరుతో దూషించిన సెక్యూరిటి గార్డుపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని ఎంఆర్‌పిఎస్ భూపాలపల్లి మండల అద్యక్షుడు అంతడుపుల సురేష్ మాదిగ డిమాండ్ చేశారు. భూపాలపల్లి పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ మాట్లాడుతూ గత నెల 30న లారీ ఓనర్ మంద తిరుపతిని లారీ సీరియల్ విషయంలో కేటికే 5వ గని వద్ద పనిచేస్తున్న సెక్యూరిటి గార్డు సంపత్‌రెడ్డి కులం పేరుతో దూషించినందున కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దోర్నాల రాజేందర్, నెరుపటి అశోక్, రేణుకుంట్ల రవి, ఓరుగంటి రాజేందర్, సిరుపంగ చంటి, రేనుకుంట్ల రవి, మంద కిరణ్, మడిపెల్లి సుమన్, భార్గవ్, ప్రశాంత్, నరేష్, అశోక్ పాల్గొన్నారు.

# సింగరేణి సొమ్మును అక్రమంగా వాడుకుంటున్న తెరాస ప్రభుత్వం

**-సింగరేణిలో గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలి**

**-ఏఐటియుసి కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి వి సీతారామయ్య**

*భూపాలపల్లి, నవంబర్ 02, ప్రభాతవార్త*



సింగరేణి సొమ్మును అక్రమంగా తెరాస ప్రభుత ్వం వాడుకుంటున్నదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య ఆరోపించారు. పట్టణంలోని కామ్రెడ్ కోమురయ్య భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి పరిశ్రమకు చెందిన రూ. 2740 కోట్లను డిఎంఎఫ్ రూపంలో, రూ. 230 కోట్లు సిఎస్ఆర్ నిధులను, కరోనా సమయంలో సీఎం సహాయనిధికి రూ. 50 కోట్లు, రామగుండం మెడికల్ కాలేజి కోసం రూ. 500 కోట్లు, సిటీ స్కాన్ కోసం రూ. 2.60 కోట్లను ప్రభుత్వం తీసుకోవటం జరిగిందని అన్నారు. అదే విధంగా భద్రాచలం ముంపు ప్రాంతాల్లో శాశ్వత గృహ నిర్మాణం కోసం రూ. 1000 కోట్లు సింగరేణి నుండి ఇవ్వాలని ఇప్పటికే సీఎం కేసిఆర్ ప్రకటించినందున త్వరలో అట్టి సొమ్ము వెళుతుందని అన్నారు. అంతే కాకుండా సింగరేణికి రూ. 24 వేల కోట్లు తెలంగాణ ప్రభుత్వం బకాయి పడిందని, ఇప్పటి వరకు చెల్లించకపోగా అట్టి సొమ్ముపై వడ్డీ రూ. 2500 కోట్లను మాఫీచేయించటం జరిగిందని విమర్శించారు. ఇంత వరకు ప్రభుత్వ రంగంలో కొనసాగుతున్న సంస్థ మరో సంస్థకు మాఫీ చేయటం సింగరేణి చరిత్రలో ప్రధమమని అన్నారు. సింగరేణి సంస్థకు సంబందించిన సొమ్మును తెరాస ప్రభుత్వం వాడుకుంటున్నప్పటికి అడ్డుకోవటంలో గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అడిగేవారు ఉండకూడదనే కారణంతో సింగరేణిలో గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసి మూడేళ్లు గడుస్తున్నా గుర్తింపు సంఘం ఎని ్నకలు నిర్వహించటం లేదని విమర్శించారు. సింగరేణిలో ఐదేళ్ల కాలంలో రెండు సార్లు మాత్రమే స్ట్రక్చర్ సమావేశాలు జరిగాయని, అడిగే వారు లేకుండా పోయారని, ఇందుకు ప్రతీకగా గుర్తింపు సంఘం నాయకులు పైరవీలు చేసుకునే స్వేచ్చను యాజమాన్యం అట్టి నాయకులకు కల్పించటం పట్ల తీవ్రంగా ఖండించారు. రెండు ఏళ్ల అనంతరం సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా ప్రభుత్వంను ప్రశ్నించకుండా ఉండటం కోసం జాప్యం చేస్తుందని అన్నారు. దీంతో కార్మికుల సమస్యలు పరిష్కారం కావటం లేదని గుర్తించి ఎట్టకేలకు ఏఐటియుసి హైకోర్టును ఆశ్రయించిందని, తమ వినతిని పరిశీలన చేసిన హైకోర్టు మూడు మాసాలలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించిందని వెల్లడించారు. హైకోర్టు ఆదేశాల మేరకు డిసెంబర్‌లోపు ఎన్నికలు నిర్వహించని పక్షంలో మరో మారు కోర్టుకు వెళతామని అన్నారు. సింగరేణి పరిధిలోని కోయగూడెం ఓసిపిలో కంటిన్యూయస్ మైనర్‌ను దింపగా తమ సంఘం సింగరేణి వ్యాప్తంగా అడ్డుకుందని, ఈ క్రమంలో ఓసీపీలలో కాంట్రాక్ట్ విధానం లేకుండా అగ్రిమెంట్ చేసుకోగా ప్రస్తుత గుర్తింపు సంఘం హయాంలో విచ్చల విడిగా ఓపెన్‌కాస్టులలో అట్టి విధానం కొనసాగటం పట్ల అభ్యంతరం తెలిపారు. సింగరేణిలో ప్రభుత్వ, ప్రజా ప్రతినిధుల జోక్యం పెరిగిందని, రానున్న రోజులలో ఇదే పరిస్థితి కొనసాగితే సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం పని చేస్తున్న ఏఐటియుసికి కార్మిక వర్గం పూర్తిగా మద్దతు ఉందని సీతారామయ్య వివరించారు. ఈసమావేశంలో కేంద్ర కమిటీ డిప్యూటి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్, నాయకులు మడ్డి ఎల్లయ్య, మాతంగి రాంచందర్, చంద్రమౌళి, కోటిలింగం, మాటేటీ శ్రీనివాస్, మల్లన్న, బాలు, హైమద్ పాల్గొన్నారు.

## గర్భకోశ వ్యాధుల చికిత్స శిభిరం

*మొగుళ్ళపల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త*

మండలంలోని గణేశ్‌పల్లి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుదవారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని స్దానిక సర్పంచ్ తిప్పారపు యుగెందర్ ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా వెటర్నరీ వైధ్యాదికారి డా.సదానందం హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. గోపాల మిత్రల సేవలను వినిమేగించుకోవాలని, కృత్రిమ గర్భధారణ ద్వారా మేలు జాతి దూడలు వృద్ది చెందుతాయాని,ఒక ఆవును పెంచుకుంటే ఎకరం పొలంలో వచ్చే ఆదాయం వస్తుందన్నారు.72 పశువులకు లంపి స్కిన్ వ్యాక్సిన్,40 పాడి పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించడం జరిగిందని డా.శ్రీరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు దివ్య,రాకేశ్,వెంకటేశ్,గోపాల మిత్రలు బోల్లపల్లి శ్రీనివాస్,రాజేందర్,కుమార స్వామి,రాజన్న తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

*మొగుళ్ళపల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త*

విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ జె.శ్రీదర్ అన్నారు.బుదవారం మండల కేంద్రంలోని ఎంజేపి బాలుర పాఠశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కొత్త వ్యక్తులకు ఎవరికి కూడ ఫోన్ ద్వారా బ్యాంక్ వివరాలు,ఓటిపి లాంటి వాటిని ఇవ్వకూడదని తెలిపారు.సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే అపరిచిత లింకులను క్లిక్ చేయకుండా ఉంటే సైబర్ క్రైమ్‌ల నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చని ఎస్ఐ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు,విద్యార్థులు,పోలిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అధికారికి సన్మానం

*భూపాలపల్లి, నవంబర్ 02, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా సేఫ్టీ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన బచ్చ రవీందర్ ఆర్‌జీ 2కు బదిలీపై వెళ్లగా బుధవారం గనుల వృత్తి శిక్షణ కేంద్రంలో అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానం చేశారు. కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో బచ్చ రవీందర్‌ను ఉద్యోగులు వి మహేష్, చుంచు ఆంజనేయులు, బందెల చందర్‌రావు, ఆడెపు రమేష్, అలువాల దేవేందర్, సోను పాల్గొన్నారు.

# ఏఐటియుసి ఆద్వర్యంలో నిరసన

*భూపాలపల్లి, నవంబర్ 02, ప్రభాతవార్త*

సింగరేణి సెక్యూరిటి గార్డుపై ప్రవేట్ వ్యక్తుల దాడిని నిరసిస్తూ భూపాలపల్లి ఏరియాలోని గనుల వద్ద ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. కేటికే 5వ గని వద్ద సెక్యూరిటి గార్డు సంపత్‌రెడ్డిని ప్రవేట వ్యక్తులు దాడిచేయటం పట్ల సింగరేణి కుటుంబంగా భావించి ఏఐటియుసి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమంను చేపట్టి సింగరేణి అధికారులకు వినతి పత్రంను సమర్పించారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1,5,6,8, ఓసీపీ 02, 03 గనుల వద్ద నిరసన తెలిపిన



నాయకులు సెక్యూరిటి గార్డుపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఏఐటియుసి భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేటికే 1వ గనిలో బ్రాంచీ సహాయ కార్యదర్శి గంగాసరపు శ్రీనివాస్, ఫిట్ కార్యదర్శి మాటేటి శ్రీనివాస్, కేటికే 5వ గనిలో జరిగిన కార్యక్రమంలో బ్రాంచీ సహాయ కార్యదర్శి ఎండి అబ్దుల్ ఆసిప్‌ఫాష, ఫిట్ సెక్రటరి దోరా ్నల తిరుపతి, ఆర్గనైజింగ్ సెక్రటరి నవీన్‌కుమార్, తిరుపతిరెడ్డి, శశిధర్, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, రఘునాయక్, రూప్‌సింగ్, భద్రయ్య, తిరుపతిరెడ్డి, శ్రీకాంత్, తిరుమల్, సందీప్, అనూష, రమ్యశ్రీ, రైమత్ పాల్గొన్నారు. కేటికే 8వ గనిలో బ్రాంచీ సహాయ కార్యదర్శి ఎం విజేందర్, ఫిట్ కార్యదర్శి ఎల్ శంకర్, కేటికే 6వ గనిలో ఫిట్ కార్యదర్శి పి శ్రీనివాస్, కేటికే ఓసీపీలో రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే ఈటలపై దాడి



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్, 02, ప్రభాతవార్త:*

మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో బిజెపి పార్టీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి విజయం సాధిస్తాడనే భయంతోనే టీఆర్ఎస్ పార్టీ గుండాలు హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ దంపతులపై, కార్యకర్తలపై దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, మండల వైస్ ఎంపీపి యల్ది మల్లయ్య గౌడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో దాడికి నిరసనగా ఆందోళన చేపట్టి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మునుగోడులో జరిగే ఉప ఎన్నికల్లో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అవినీతి అక్రమాలతో ప్రజలు విసిగెత్తిపోయారని, మునుగోడుతో పాటు 2023లో జరిగే సాధారణ ఎన్నికల్లో కూడా బిజెపి గెలిచి రాజ్యాధికారం స్థాపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కాచువాల శ్యామ్‌సుందర్ శర్మ, జిల్లా బిజెవైఎం అధ్యక్షులు సిరికొండ సంపత్, ముల్లంగి ప్రతాప్ రెడ్డి, పట్టణాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఆకుల శ్రీనివాస్, డా॥ సంపత్, ఉపాధ్యక్షులు మల్లం యశ్వంత్, ధరావత్ గణేష్, చిట్టిమల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## స్కానింగ్ పరీక్షలు నిర్వహించవద్దు



*మరిపెడ, నవంబర్, 02, ప్రభాతవార్త:*

ఆర్ఎంపి, పిఎంపిలు స్కానింగ్ వైద్య పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని జిల్లా ఉపవైద్యారోగ్య శాఖాధికారిణి డా॥ ఉమాగౌరి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలో స్వామి నర్సింగ్ హోం, ఉమాశంకర్ క్లినిక్, స్నేహ పాలిక్లినిక్‌లలో పాత స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా ఏ వైద్యులైన లింగనిర్ధారణ వైద్య పరీక్షలు నిర్వహిస్తే సహించేది లేదన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలను ఎవరు ఉల్లంఘించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట ప్రాథమిక వైద్యాధికారి రవి, తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదు



*మరిపెడ, నవంబర్, 02, ప్రభాతవార్త:*

ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తూ అసాంఘీక కార్యకలాపాలకు ఎవరైన పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటారని తొర్రూరు డిఎస్పీ రఘు అన్నారు. బుధవారం ఇక్కడ మనలో మార్పు కార్యక్రమంలో సిఐ సాగర్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులచే మానవ హారం, చట్ట ఉల్లంఘన పనులు ఏమి చేయమని ప్రతిజ్ఞ చేయించారు సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తూ ప్రభుత్వ నిషేధిత గంజాయి పండించడం, రవాణా చేయడం, నాటుసారాయి తయారి, విక్రయాలు బెల్లం, రేషన్ బియ్యం అక్రమ వ్యాపారాలు ఎవరు చెయ్యొద్దన్నారు. చేసే వారిపై గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు ఎలాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, మంచిగా చదువుకొని సమాజంలో మంచి పౌరులుగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు పవన్ కుమార్, సంతోష్, ఘూన్సీ, పోలీస్ సిబ్బంది, కళాశాల విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే హరిప్రియను కలిసిన నాయకులు

*గార్ల, నవంబర్2 ప్రభాతవార్త:*

శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్‌ను మండల పరిధి టిఆర్ఎస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటివల ఆడపిల్లకు జన్మనించిన సందర్భంగా మండల టిఆర్ఎస్ నాయకులు, మాజిసర్పంచ్ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు, స్వీట్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. శభాకాంక్షలు తెలిపిన వారిలో మండల టిఆర్ఎస్ నాయకులు భూక్య హరిలాల్, మాళోత్ శంకర్, బాణోత్‌బాలు, బాణోత్ కిషన్, కృష్ణ, ఎద్దువెంకన్న, మర్రిగూడెం మాజీ సర్పంచ్ మూడ్ నందులాల్, తదితరులున్నారు.

## మాతృ సంస్థలోకి చేరికలు



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్, 02, ప్రభాతవార్త:*

గత కొంతకాలంగా కొన్ని కారణాల చేత న్యూడెమొక్రసీ పార్టీకి దూరంగా ఉంటూ మళ్ళీ అనేక మంది మాతృ సంస్థలోకి చేరుతున్నారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మండల వెంకన్న తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఇటీవల పార్టీకి దూరంగా ఉంటున్న తొర్రూరు ప్రాంతానికి చెందిన చిర్రా యాకయ్య, తొట్టి హరీష్‌తో పాటు మరికొంతమంది పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువ కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో హలావత్ లింగ్యానాయక్, ఆలకుంట్ల సాయన్న, లింగన్న, భిక్షపతి, కమలాకర్; ఎస్కె. జవాన్, నాగరాజు, మురళి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బిజెపిలు దోపిడి చేస్తున్నాయి



*మహబూబాబాద్ రూరల్, నవంబర్, 02, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో బిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాలు ప్రజలను దోపిడి చేస్తున్నాయని పివోడబ్ల్యు జాతీయ కన్వీనర్ వి. సంధ్య అన్నారు. బుధవారం మండలంలోని కంబాలపల్లి, కొత్తగుంపు గ్రామాలలో జరిగిన వారోత్సవాల సభలో ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు 3 ఎకరాలు ఇవ్వలేదని, అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నాయని కేంద్రంలోని బిజెపి ఆదాని, అంబానీలకు బిఎస్ఎన్ఎల్ రైల్వే స్టేషన్, ఎల్ఐసి ఇతర ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్‌పరం చేసి అప్పగిస్తుందన్నారు. ప్రధానమంత్రి మోడీ అనేక హామీలు ఇచ్చి దేశంలో ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, నాయకులు దేశెట్టి రామచంద్రయ్య, భూక్యా పద్మ, మురళి కృష్ణ, వెంకన్న, నర్సయ్య, నాగరాజు, బన్ని, కవిత, సోమనర్సయ్య, గుజ్జు దేవేందర్, పాల్గొన్నారు.

## శ్రీవేట వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల హుండీలెక్కింపు

*గార్ల, నవంబర్2 ప్రభాతవార్త:*



స్వయాన తిరుమల తిరుపతి ఏడుకొండల వెంకటేశ్వరస్వామి వేటమార్గాన వచ్చి మండల పరిధి మర్రిగూడెం గ్రామం సమీపన వెలసిన భూదేవి, శ్రీదేవి సమేత వేటవెంకటేశ్వర స్వామి గతనెలలో వారంరోజుల పాటు జరిగిన బ్రహ్మోత్స వాలలో స్వామివారికి భక్తులు హుండీలో సమర్పించుకున్న కానుకలను బుధవారం ఆలయంలో జిల్లా దేవాదాయ ధర్మదాయ శాఖ కార్యనిర్వహణ అధికారిణి నందన ం కవిత సమక్షంలో హుండీలెక్కింపు చేపట్టారు. ఈ అధికారిని మాట్లాడుతు ఎండోమెంట్ ఆద్వర్యంలో గతనెలలో స్వామివారికి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను ఏర్పాటు చేసి వారి కోరిక మేరకు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఆలయ కమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, ఉపాద్యాక్షులు బూడిద రాణి, మర్రిగూడెం సర్పంచ్ భూక్యబుజ్జి, కమిటి సభ్యులు, అర్చకుల సమక్షంలో హుండీకానుకలను లెక్కించడం జరిగిందని, భక్తులు హుండిలో స్వామివారికి సమర్పించున్న కానుకలు మొత్తం 87920 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. మొదటి సారిగా దేవాదాయ శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన స్వామివారి బ్రహ్మోత్స వాలను సహకరించి విజయవంతం చేసి స్వామివారి కృపకు ప్రాప్తులైనందుకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, ఉపాద్యక్షులు బూడిద రాణి, సర్పంచ్ భూక్య బుజ్జి, ప్రధానకార్యదర్శి మాళోత్ రమేష్, ఆలయ అర్చకులు రామాయణం రామాచార్యులు, మధుస్వామి, అచ్యుతానందాస్వామి, తదితరులున్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఫారెస్ట్ సర్వేను వేగవంతం చేయాలి

*బయ్యారం, ప్రభాతవార్త :*

ప్రభుత్వం గత కొద్దిరోజులుగా ఎజెన్సీ ప్రాంతంలోని పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులనుండిదరఖాస్తులు స్వీకరించిన విషయం విదితమే. ప్రభుత్వానికి దరఖాస్తులు చేసుకున్న రైతుల పోడు భూముల సర్వేనుకొనసాగిస్తున్నారు. బుధవారం మండలంలోని గురిమళ్లలో ఆర్ఓఎఫ్ఆర్ సర్వే కొనసాగుతుండగా అక్కడికి అడిషనల్‌కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ సర్వేను పరిశీలించి దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతు భూమిని సర్వే చేయాలనిఅదే విధంగా వేగవంతం చేయాలని ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ వెంట బయ్యారం తహశీల్దార్,రమేష్ ఎంపిడిఓ చలపతిరావు, పంచాయతీకార్యదర్శి కేలోత్ రవి, ఎఫ్ఆర్‌సి కమిటీ సభ్యులున్నారు.

## సామాజిక సంఘాలన్నీ ఐక్యం కావాలి



*మహబూబాబాద్ రూరల్, నవంబర్, 02, ప్రభాతవార్త:*

రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ కోసం బిజెపి పాలనలో దళితులపై పెరుగుతున్న హింసకు నిరసనగా సామాజిక సంఘాలన్నింటిని ఐక్యం చేస్తూ ఐక్య ప్రతిఘటన ఉద్యమాలు నిర్వహించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల సైలాబాబు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పెరుమాండ్ల జగన్నాథం భవనంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యనమల కిరణ్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 5న ఢిల్లీలో జరిగే జాతీయ సదస్సును జయప్రదం చేయాలని, దేశంలో బిజెపి ఎనిమిదేండ్ల పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. నిరుపేదలకు ఉపాధి వనరులుగా ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తూ చట్టాన్ని నీరుకాస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, ఉపాధ్యక్షులు సాధుల శ్రీనివాస్, చింత ఎల్లయ్య, జిన్న లచ్చయ్య, సైదులు, మందుల మహేందర్, యాకూబ్, నాగరాజు, చంటి, నరేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుచేయాలి



*మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్, 02, ప్రభాతవార్త:*

భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని జిల్లా కేంద్రంలోనే కోర్టు సమీపంలో అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటుచేయాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ అన్నారు. బుధవారం అంబేద్కర్ విగ్రహం ముందు సంఘం ఆధ్వర్యంలో నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ప్రజా ప్రతినిధులు మున్సిపాలిటీ నిధుల నుండి 25 లక్షలతో 11 ఫీట్ల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుచేయడం జరుగుతుందని, ప్రజా, కుల సంఘాలతో చర్చలు కూడా జరపడం జరిగిందన్నారు. అయినా అధికారులు, ప్రజా ప్రతినిధుల ఉన్న పాత విగ్రహానికే రంగులు వేసి పనులు పూర్తి చేస్తున్నారన్నారు. గతంలో కేటాయించిన నిధులను ఖర్చు చేయకుండా వ్యవహరిస్తూ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దారా కుమార్, రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు బెజ్జం ఐలేష్, యూత్ అధ్యక్షులు నాయిని భరత్, పిల్లఇ హరీష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## పెన్షన్ రావాలంటే, ముడుపులు చెల్లించాల్సిందే

### లబ్ధి పొందలేకపోతున్న అర్హులు

చిన్నగూడూరు, నవంబర్, 02, ప్రభాతవార్త

గతంలో ప్రభుత్వం గీత, చేనేత, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులు, వృద్ధులకు అందించే ఆసరా ఫించన్లకు ధరఖాస్తులు చేసుకుందామంటే లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. కారణం ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులతో పాటు, సిబ్బంది తీరు పట్ల ఫించన్ల కోసం రావాలంటేనే భయపడుతున్నారు. 50 సం॥లు నిండిన వృత్తిదారులకు, 57 సం॥లు నిండిన ఇతర లబ్ధిదారులకు ఆర్థిక అభ్యున్నతి కోసం, దివ్యాంగులకు రూ.3016, ఇతరులకు రూ.2,016 ప్రతి నెల ప్రభుత్వం అందిస్తుంది. అయితే రెండు సంవత్సరాల క్రితం కొత్త ఫించన్ల కోసం అర్హులైన లబ్ధిదారులు ధరఖాస్తులు చేసుకుంటే ఇటీవల కొత్త ఫించనుదారులకు ఫించన్లు మంజూరు కాగా కార్డులు కూడా అందచేశారు. మంజూరైన కార్డను లబ్ధిదారులకు ఇవ్వకుండా వివిధ కారణాలతో అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని, ఎంపీడీవో కార్యాలయంలో కొంతమంది గ్రామ పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయంలో పనిచేసే సీనియర్ అసిస్టెంటు లబ్ధిదారులతో బేరసారాలు ఆడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఫించన్ల కోసం ధరఖాస్తులు చేసుకుంటే డబ్బులు ఇవ్వకపోవడం వలనే పేర్లు ఆన్‌లైన్ చేయలేదని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులు ధరంసోత్ నరేష్, భూపతి బుచ్చమ్మ, గంధసిరి వెంకటమ్మ, మండవ కృష్ణ, గాడిపల్లి వెంకన్న, భీమమ్మ, రమేష్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రభుత్వం అందించే ఫించన్లు లబ్ధిదారులకు అందేవిధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.




## విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేయాలి

దంతాలపల్లి, నవంబర్, 02, ప్రభాతవార్త

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా, జోగులాంబ, గద్వాల జిల్లాలో భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్, అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఎస్సీ జనసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతం విజయేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సంఘాల ఆధ్వర్యంలో నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తులు దళితులను అవమానపరిచే విధంగా అనేక సంఘటనలకు పాల్పడుతున్నారని ఇలాంటి క్రమంలోనే అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని, అలాంటి వ్యక్తులను ప్రభుత్వం గుర్తించి శిక్షించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షులు గుర్రాల లింగన్న, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు ధర్మారపు పవన్, గూలగట్టు దాస్, పంతం సురేందర్, వీరన్న, వెంకన్న, శ్రీనివాస్, మహేష్ పాల్గొన్నారు.



## మాలమహానాడు మండల అధ్యక్షులుగా ప్రశాంత్

నెల్లికుదురు, నవంబర్ 2, ప్రభాతవార్త

మాలమహానాడు మండల అధ్యక్షులుగా మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లికి చెందిన కారం ప్రశాంత్‌ను నియమించినట్లు జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, రాష్ట్రపొలిట్‌భ్యూరో చైర్మెన్ అశోద బాస్కర్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... మండలంలో మాలమహానాడు బలోపేతానికి, హక్కుల కోసం కృషిచేసెందుకుగాను చురుకుగా మాల మహానాడు కార్యక్రమంలో పాల్గొంటున్న ప్రశాంత్‌ను గుర్తించి మండల అధ్యక్షులుగా నియామకం చేశామన్నారు. అనంతరం ప్రశాంత్ మాట్లాడుతూ... మాలమహానాడు హక్కుల సాధన, బలోపేతానికి తాము తీవ్రంగా కృషిచేస్తామని, తన నియమకానికి సహాకరించిన జెఎంఎం రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్, రాష్ట్రపొలిట్‌భ్యూరో చైర్మెన్ అశోద బాస్కర్, జిల్లా అధ య్యక్షులు లింగయ్య, గుండాల బిక్షం, జిల్లా ఉపాధ్యక్షులు బెజ్జం ప్రేమ్‌కుమార్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## మాయ మాటలతోనే కేసిఆర్ పాలన

నర్సింహులపేట, నవంబర్ 2, ప్రభాతవార్త

మాయ మాటలతోనే ముఖ్యమంత్రి కేసిఆర్ పాలన కొనసాగిస్తున్నారని కాంగ్రేస్‌పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్ అన్నారు. బుధవారం రాహుల్‌గాంధీ తలపెట్టిన జోడో యాత్రకు మండల కాంగ్రేస్ ఆధ్వర్యంలో నాయకులు బయల్దేరగా జెండా ఊపి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసిఆర్ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేసి, అధికారంలోకి వచా ్చక అన్నింటిని విస్మరించారన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చేపడుతున్న ప్రజావ్యతిరేఖ విధానాలను ఎండగట్టేందుకు రాహుల్‌గాంధీ చేపట్టిన యాత్రకు ప్రజలనుండి మ ంచి స్పందన వస్తుందని, రాబోవు రోజుల్లో ప్రజావ్యతిరేఖ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి కార్యకర్తలు సిద్దంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో దంతాలపెల్లి కాం గ్రేస్‌పార్టీ మండల అధ్యక్షులు బట్టునాయక్, మండల యూత్ అధ్యక్షులు సంపత్ యాదవ్, చిర్ర సతీష్‌గౌడ్, పెద్దనాగారం స్టేజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి, కాంగ్రేస్ నాయకులు రామకృష్ణ, శ్రీకాంత్, ఉప్పలయ్య, ఐలయ్య, మల్లన్న, వెంకన్న, ఉప సర్పంచ్ అనీల్, రాజేందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్న పాలకవర్గాలు

నర్సింహులపేట, నవంబర్ 2, ప్రభాతవార్త

భారతదేశం ప్రజాస్వామికదేశమని గొప్పలు చెప్పుకుంటున్న పాలకపార్టీలు



ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నాయని సిపిఐఎంఎల్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి కొత్తపెల్లి రవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై జెండా ఎగురవేసిన అనంతరం మాట్లాడుతూ... అధికార పార్టీలు ఎలక్షన్లో విచ్చలవిడిగా మద్యం డబ్బుతోపాటు పార్టీ పిరాయింపులు, కోవర్టు పనులకు పాల్పడుతూ ప్రజలకు ప్రజాస్వామ్యం అంటే విసుకుచెందేలా ప్రవర్తిస్తున్నారన్నారు. ఈ నెల 9 వరకు అమరవీరును స్మరించుకుంటూ గ్రామగ్రామాన సభలు, సమావేశాలు నిర్వహించుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పల్లెల పాపారావు, బండపెల్లి వెంకటేశ్వర్లు ,అనిల్ ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.5లక్షలతో పాఠశాల అభివృద్ది పనులు

పెద్దవంగర, నవంబర్ 02, ప్రభాతవార్త

మండలంలోని చిట్యాల గ్రామపంచాయితీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు - మన బడి కార్యక్రమలో భాగంగా పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులను యంపిపి ఈదురు రాజేశ్వరీఐలయ్య ప్రారంభించారు. 15వ ఫైనాన్స్ నిధుల నుండి అయిదు లక్షల రుపాయలతో పనులు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదవారి బిడ్డలు చదువుకుంటున్న ప్రభుత్వ బడులను కార్పోరేట్ స్థాయిలో తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయమన్నారు. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారికి ఉచిత పాఠ్యపుస్తరాలు, యూనిఫాం, మధ్యహ్నా బోజన వంటి వాటిని అందించి పేద పిల్లలకు విద్యను చేరువచేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ సర్పంచ్ ఈదురు లచ్చమ్మ, ప్రధానోపాధ్యాయుడు వెంకన్న, నరేష్, కార్యదర్శి రాజు, విద్యకమిటీ చైర్మన్ శ్రీశైలం, వార్డు సభ్యులు అన్నపూర్ణ, వసంత ,మధు, మంజుల, నాయకులు శంకర్, వీరమ్మ తదితరులు పాల్గోన్నారు.



## టీడబ్ల్యూజేఏ జిల్లా ఉపాధ్యాక్షులుగా బాలాజీ

పెద్దవంగర, నవంబర్ 02, ప్రభాతవార్త

ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ మహా-బాద్ జిల్లా ఉపాధ్యాక్షులుగా పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పానుగోతు బాలాజీనాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు తేజావత్ రవినాయక్, గౌరవ అధ్యక్షుడు లావుడ్య రామునాయక్‌లు బుధవారం ప్రకటించారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ తనను గుర్తించి మహా బాద్ జిల్లా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ఉపాధ్యాక్ష పదవిని అప్పగించినందుకు జిల్లాలోని గిరిజన జర్నలిస్టుల పక్షన గిరిజన జర్నలిస్టుల హక్కుల కోసం, సమస్యల కోసం ముందుండి పోరాడుతానని, వారి ఐక్యత కోసం పాటుపడతానని అన్నారు. నా ఎన్నికకు సహాకరించిన జర్నలిస్టులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ఈటేలపై దాడిని ఖండించాలి

తొర్రూరు, నవంబర్, 02, ప్రభాతవార్త

మునుగోడు ఉప ఎన్నికల్లో ఈటెల రాజేందర్ ప్రచారంలో అధికార పార్టీ నాయకులు దాడి చేయడాన్ని బడుగులపై దాడిగానే పరిగణించాలని పాలకుర్తి బిజెపి నియోజక వర్గ ఇంచార్జి పెదగాని సోమయ్య అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలో బస్టాండ్ సెంటర్ వద్ద బిజెపి నాయకులు నిరసన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపుపై ప్రజలు మొగ్గుచూపడాన్ని జీర్ణించుకోలేని అధికార అగ్రవర్ణ నాయకులు ఈటెల రాజేందర్‌పై భౌతిక దాడులు చేయడాన్ని ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె కుమార్, పరిపాటి రాంమోహన్ రెడ్డి, కౌన్సిలర్ కొలుపుల శంకర్, జలగం వెంకన్న, రవిబాబు, కుమార్, పైండ్ల రాజేష్, రాజ్‌కుమార్, నవీన్, గట్ల భరత్, సందీప్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు సక్రమంగా నిర్వహించాలి

*గూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త*



ఈ సీజన్‌లో ధాన్యం సేకరణ కోసం మండలంలో ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని తహసిల్దార్ అశోక్‌కుమార్ కోరారు. ఐకెపి ఆధ్వర్యంలో మండలంలోని ఐదు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్న క్రమంలో గూడూరు, అయోధ్యాపురం, నాయకపల్లి గ్రామాలలో ఎంపిక చేసిన కొనుగోలు కేంద్రాల నిర్వహణ స్థలాలను తహసిల్దార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఐకెపి అధికారులకు, గ్రామైక్యసంఘాల ప్రతినిధులకు పలు సూచనలు చేసారు. ధాన్యం సేకరణకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసే మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం రవీందర్, ఐకెపి సిబ్బంది, గ్రామైక్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## టిఎంఎం జిల్లా కార్యదర్శిగా రమేష్

*గూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త*



తెలంగాణ మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన బెజ్జం రమేష్‌ను నియమించారు. ఈమేరకు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ బుధవారం నియమాక పత్రం అందజేసారు. మొత్తం 11 మందితో తెలంగాణ మాల మహానాడు జిల్లా కార వ్యవర్గాన్ని నియమించగా అందులో జిల్లా ప్రధాన కార్యదర్శిగా రమేష్‌కు అవకాశం లభించింది. కాగా తన నియామకానికి సహకరించిన టిఎంఎం నాయకులకు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ నిర్ణయంపై హర్షం

*గూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త*

బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకోవడం పట్ల సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కామగాని యాదగిరిగౌడ్ హర్షం వ్యక్తం చేసారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవతరణ తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రతి సంవత్సరం సర్వాయి పాపన్న జయంతిని ఆగస్టు 18న, వర్ధంతిని ఫిబ్రవరి 2న ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని తమ సంఘం పక్షాన డిమాండ్ చేస్తూ వచ్చామని యాదగిరిగౌడ్ తెలిపారు. ఇంతకాలానికి ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకొని పాపన్నగౌడ్ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించనున్నట్లు జిఓ జారీచేయడం ఆనందకరమన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న సిఎం కెసిఆర్‌కు, మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ సాయం

*గూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త*

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన సంపంగి అయిలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబ సభ్యులను కాంగ్రెస్‌నాయకులు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందజేసారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ గూడూరు బ్లాక్, మండల అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామిలతో పాటు ఆ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

**విశ్రాంత ఉద్యోగి ఆధ్వర్యంలో....**

పట్టణంలోని ఎస్సీ కాలనీలో ఇటీవల మృతి చెందిన బత్తుల సమ్మయ్య కుటుంబ సభ్యులను స్థానిక విశ్రాంత ఉపాధ్యాయుడు నాయిని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పలువురు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంబగా మృతుడి కుటుంబ సభ్యులకు క్వింటా బియ్యం సాయంగా అందజేసారు. కాగా మృతుల కుటుంబాలను తనవంతు సాయంగా ఆదుకుంటున్న విశ్రాంత ఉద్యోగి వెంకటేశ్వర్లును పలువురు రాజకీయనాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బోడ ఎల్లయ్య, చీదురు వెంకన్నతో పాటు పలువురు ఎస్సీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

*గూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త*



జోగులాంబ గద్వాల జిల్లాలో భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షి ంచాలని మండలానికి చెందిన ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేసారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో బుధవారం వారు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మరోసారి ఎక్కడైనా అంబేడ్కర్ విగ్రహాలను ముట్టుకోకుండా ఉండే విధంగా శిక్షలు ఉండాలని కోరారు. ఈ కార్య క్రమంలో టిఎంఎం, ఎమ్మార్పీఎస్, యాదవసంఘం, టిబిఎస్ఎఫ్, ఎల్‌హెచ్‌పిఎస్, శాలివాహన సంఘం నాయకులు బెజ్జం రమేష్, బోడ ఎల్లయ్య, నూకల సురేందర్, ఒగ్గుల విజయ్, భూక్య సురేష్, ఎండి రహీం, ఐలయ్య, తావు, అశోక్, యాకయ్య, రాములు, పాష, వెంకన్న పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మారుమ్రోగిన శివాలయం

*గూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త*

పవిత్ర కార్తీకమాస ప్రత్యేక పూజలతో, భక్తుల శివనామస్మరణతో గూడూరులోని సనాతన శివాలయం మారు మ్రోగింది. కార్తీకమాసోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పంచ నాదాలతో చేపట్టిన స్వామివారి పంచహారతిని తిలకించిన భక్తులు తన్మయత్వంతో పులకించి పోయారు. కార్తీకమాస వేడుకలకు ఆకర్శితులవుతున్న భక్తులు తమవంతు సాయంగా ఆలయానికి పూజా వస్తువులు అందజేస్తున్నారు. గతంలో ఓ భక్తుడు జేగంట బహుకరించగా స్థానిక ట్రెజరీ కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగి చొక్కారావు ఎలక్ట్రిక్ మల్టి సౌండర్ డ్రమ్ (ఢమరుకం)ను అందజేసారు. ఈ విధంగా సహకరిస్తున్న భక్తులకు ఆలయ కమిటి ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. నిత్య పూజల్లో భాగంగా బుధవారం వేకువ జాము నుండే కార్యక్రమాలు చేపట్టిన అర్చకులు పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి సాయంత్ర ఆకాశదీపావిష్కరణ చేసారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటి ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

**4న ప్రత్యేక కుంకుమ పూజలు**

కార్తీకమాసోత్సవ వేడుకలో ్ల భాగంగా ఈనెల 4న ఆలయంలో సామూహిక కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటి ప్రతినిధులు తెలిపారు. ఆరోజు ఉదయం 10.30 గంటలకు ఆలయ ప్రాంగణంలో ఈ పూజల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో ఈ కుంకుమపూజలో పాల్గొని పార్వతీ పరమేశ్వరులు, కార్తీక దామోదరుడి ఆశిస్సులు పొందాలని కోరారు. పూజా సామాగ్రిని భక్తులు తమ వెంట తెచ్చుకోవాలని, అర్చకులు సామూహిక పూజలు చేయిస్తారని తెలిపారు.



## ప్రెస్‌క్లబ్ గౌరవ అద్యక్షుడుగా సారయ్య

*కాటారం, నవంబర్ 02, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల ప్రెస్‌క్లబ్ గౌరవ అద్యక్షుడుగా సీనియర్ జర్నలిస్టు నారమల్ల సారయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం బిఎల్ఎం గార్డెన్స్‌లో జరిగిన ప్రెస్‌క్లబ్ ఎన్నికల్లో మనం దినపత్రికలో కాటారం విలేకరిగా పనిచేస్తున్న సారయ్యను కార్యవర్గ సమావేశంలో ఎన్నుకున్నారు. గతంలో సారయ్య కాటారం సబ్ డివిజన్ ప్రెస్‌క్లబ్ అద్యక్షుడుగా, జిల్లా వైస్ ప్రసిడెంట్‌గా జర్నలిస్టుల దాడుల వ్యతిరేక కమిటీ సభ్యుడిగా పనిచేశారు.




## రైలు కింద పడి మృతి

*కేసముద్రం, నవంబర్ 2, ప్రభాతవార్త*

కేసముద్రం-తాళ్లపూసపల్లి డౌన్ లైన్ ట్రాక్‌పై గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి చెందినట్లు వరంగల్ రైల్వే పోలీసులు తెలిపారు. పెద్దమోరీ తండా గ్రామ సమీపన ట్రాక్‌పై గుర్తు తెలియని రైలు నుండి ఈ గుర్తు తెలియని వ్యక్తి జారి పడి తీవ్రంగా గాయపడి మృతి చెందాడని తెలిపారు. మృతుడు బూడిదరంగు నైట్ పాయింట్, మెరూన్ క్రీం కలర్ షార్ట్స్, బ్లాక్ అండ్ వైట్ టీషర్టు ధరించి ఉన్నాడని, గొంతుపై పుట్టుమచ్చ, కుడి చేతికి చేతి కడియం ఉందని తెలిపారు. శవ పంచనామా అనంతరం శవాన్ని వరంగల్ ఎంజిఎం మార్చురీలో భద్రపరచడం జరిగిందని పోలీసులు తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

*కేసముద్రం, నవంబర్ 2, ప్రభాతవార్త*




మండలంలో వివిధ దినపత్రికల్లో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని నేషనల్ హ్యూమన్ రైట్స్, సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ ఛేంజ్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు డిమాండ్ చేసారు. ఈ మేరకు బుధవారం తహసిల్ కార్యాలయంలో డిటి సాంబశివుడుకు మెమోరాండం అందజేసారు. ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్ ్స మండల వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ మాట్లాడుతూ జర్నలిస్టులందరికీ తెలంగాణా ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని కోరారు. ప్రతి నెల గౌరవ వేతనం చెల్లించాలని, డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని, ప్రతే ్యక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. కొనకటి మహేందర్‌రెడ్డి, శంకర్, పోతుల రవి పాల్గొన్నారు.

## ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా గుగులోతు మహేందర్

*కొత్తగూడ, నవంబర్ 2, ప్రభాతవార్త*



ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కొత్తగూడ మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ మహేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవినాయక్, లక్ష్మణ్‌నాయక్‌లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ జర్నలిస్ట్ హక్కుల కోసం తనవంతు పోరాటం చేస్తానని అన్నారు. ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షు డిగా ఎంపిక చేసిన జిల్లా సీనియర్ జర్నలిస్ట్ లావుడియా రామునాయక్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

*రేగొండ, నవంబర్ 02, ప్రభాతవార్త*



హుజురాబాద్ ఎంఎల్ఎ ఈటెల రాజేందర్‌పై టిఆర్ఎస్ పార్టీ నాయకులు దాడి చేయటాన్ని నిరసిస్తూ రేగొండ మండల కేంద్రంలో బుధవారం సీఎం కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల కార్యదర్శి పెండల రాజు, నాయకులు గుండెకారి గణేష్, సయ్యద్ గాలి, దయ్యాల కిరణ్, తూర్పాటి మల్లేష్, పున్నం రఘు, మాత శంకర్, రేసోజు శివరాజ్, విక్రమ్, లకిడ రాజు, సామల రాజు, కౌడగల్ రాకేష్ పాల్గొన్నారు.

# ఎస్సీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల నమోదు ప్రక్రియ పూర్తి చేయాలి



ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

**ములుగు, నవంబర్ 2, ప్రభాతవార్త :**

ఎస్సీ విద్యార్థుల ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్‌ల నమోదు ప్రక్రియ వారంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అభివృద్ధి శాఖ, విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం సంయుక్తంగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఉన్న పాఠశాలల్లో, కళాశాలల్లో చదువుతున్న ఎస్సీ విద్యార్థుల డాటా బేస్ ప్రక్రియ పూర్తి చేసి ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ అందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ప్రతి పాఠశాలలో మౌళిక వసతులు కల్పిస్తామని, మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేయబడిన పాఠశాలలో పనులు వేగవంతం చేయాలని నాణ్యత తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధిగా ములుగు వెలుగు యాప్‌లో హాజరు నమోదు చేయాలని సూచించారు. స్కాలర్‌షిప్‌ల నమోదు ప్రక్రియలో ఎలాంటి సమస్యలు తలెత్తిన తన దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వై.వి గణేష్, డీఈఓ జి. పాణిని, జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అభివృద్ధి అధికారి పి. భాగ్యలక్ష్మి, ఎల్డీఎం రాజ్ కుమార్, క్వాలిటి కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, డీఏఓ వెంకటేశ్వర్లు ఆయా కళశాలల ప్రిన్సిపాల్‌లు, మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసరానికి అవస్థలే..!

## పబ్లిక్ టాయిలెట్స్ లేక జనం ఇబ్బందులు

## ప్రభుత్వశాఖలో కిందిస్థాయి అధికారులు చెప్పుకోలేని ఆవేదన

## దయనీయంగా మారిన మహిళల పరిస్థితి

## పట్టించుకోని పాలకులు, అధికారులు






**బచ్చన్నపేట, నవంబరు 2, ప్రభాతవార్త:**

బచ్చన్నపేట మండలానికి వచ్చారంటే అత్యవసరానికి అవస్థలే పడాల్సిందే.. బచ్చన్నపేట మండలకేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం వందలాది మంది ప్రయాణీకుల రాకపోకలతో బిజీగా ఉండే ఈ ప్రాంతంలో అత్యవసరానికి సరైన వసతిలేక ఇక్కట్లు పడుతున్నారు. మండలకేంద్రానికి ఆనుకుని నేషనల్ హైవే 365/బి ఉంది. ఇక్కడ ఎక్స్‌ప్రెస్ బస్సులకు హాల్టింగ్ సౌకర్యం ఉండడంతో సమీపంలోని గ్రామాల ప్రజలు అధికసంఖ్యలో ఇక్కడినుంచి సుదూర ప్రాంతాలకు ప్రయాణాలు సాగిస్తుంటారు. దీనికి తోడు బచ్చన్నపేట మండలంలోని చుట్టుపక్కల గ్రామలకు చెందిన విద్యార్థులు జనగామ, సిద్దిపేట, చేర్యాల, ఆలేరు, యాదాద్రి వంటి ప్రాంతాలకు ఉన్నత విద్యకోసం కాలేజీలకు వెళ్లేందుకు ఇక్కడకు వచ్చే బస్సులు ఆటోల్లో వెళ్లుతుంటారు. బస్టాండ్ సమీపంలోనే పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించారు కానీ అవి నిరూపయోగంగా ఉన్నాయి. జనగామ, సిద్దిపేట, యాదాద్రి జిల్లాలో కేంద్ర బిందువుగా ఉండటంతో వివిధ పనుల నిమిత్తం ప్రతీరోజు ఎంతోమంది ఈ ప్రాంతానికి వచ్చిపోతుంటారు. ఐతే స్థానికంగా పబ్లిక టాయిలెట్స్ లేని కారణంగా జనాలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ముఖ్యంగా మహిళల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. స్థానికంగా పబ్లిక్ టాయిలెట్స్ లేనికారణంగా అత్యవసర పరిస్థితుల్లో సమీపంలోని అటవీ ప్రాంతానికి వెళ్లాల్సి వస్తుందని, దీంతో తీవ్ర భయాందోళన చెందుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతీగ్రామంలో స్వచ్ఛభారత్ పేరిట సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టిన అధికారులు నిత్యం ప్రజల రాకపోకలతో బిజీగా ఉండే ప్రాంతంలో మాత్రం ఎలాంటి మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టలేదని, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ వేలాదిమంది ప్రజలు అధికంగా పలు పనుల నిమిత్తం వస్తుంటారని, అలాగే ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసే సిబ్బందిసైతం అత్యవసరానికి ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి పబ్లిక్ టాయిలెట్స్ నిర్మిస్తే ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని స్థానికులు కోరుతున్నారు.

# వరి కల్లాలు ఇలా! మరి ప్రయాణం ఎలా?

## పొంచి ఉన్న ప్రమాదం - పట్టించుకోని అధికారులు



**పరకాల- ప్రభాతవార్త**

నవంబర్, డిసెంబర్‌లు వస్తున్నాయంటే ధాన్యం చేతికొచ్చే సమయం. ధాన్యాన్ని కల్లాల్లో ఆరబెట్టే ఆనవాయితీ గతంలో ఉండేది. ప్రస్తుతం రోడ్డు మీదనే ఆరబోస్తున్నారు. రోడ్డుకు సగానికి పైగా ధాన్యం పోసి చుట్టు రాళ్లు పెడుతున్నారు. దీంతో రోడ్డుపై వెళ్లే వాహనదార్లకు ప్రమాధం పొంచి ఉంది. ఈ విధానాన్ని ఆర్అండ్‌బీ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ప్రయాణికులు చెబుతున్నారు. గతంలో ధాన్యం సరిగ్గా చేతికి వచ్చేది కాదు. వరి కోసి కుప్పలుగా నేర్చి తరువాత మార్పిడి చేసేవారు ప్రస్తుత కాలంలో యంత్రాల ద్వారా వరిని కోయడంతో ధాన్యాన్ని ఎలాంటి మార్పిడి చేయకుండానే పచ్చినగానే రైతుల చేతికొస్తున్నది. తేమ శాతం ఎక్కువ ఉండడంతో చాలా చోట్ల రోడ్లమీదనే ధాన్యాన్ని ఆరబోస్తున్నారు. రద్దీ లేని రోడ్లపై పెద్దగా ఇబ్బందులు లేకపోయినా రద్దీ ఉన్న రోడ్లపై ప్రమాధాలు సంభవిస్తున్నాయి. పరకాల నుంచి హుజురాబాద్ రోడ్డుపై ధాన్యం ఆరభోస్తుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే రోడ్డుపై గతేడాది ప్రమాధం జరిగి పలువురు గాయపడ్డట్లు స్థానికులు తెలిపారు. ప్రతి ఏడాది ప్రమాదాలు సంభవిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# చెరువులో చేపల మృత్యువాత

**రాయపర్తి, నవంబర్ 2, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మంచినీళ్ల చెరువులో కోళ్లఫారం నుండి వచ్చే వర్ధాలతో నీరు కలుషితమై నాలుగు లక్షల రూపాయల విలువగల చేపలు మృత్యువాత పడ్డాయని మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేపల వృత్తిపైనే ఆధారపడుతున్న తమకు జీవనోపాధి లేకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి కోళ్ల ఫారంపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల చెవ్వు యాకయ్య, ముద్రబోయిన వెంకన్న, సోడెపు శ్రీనివాస్, ముద్రబోయిన కుమారస్వామి, గాలిబ్ సాంబయ్య, ముద్రబోయిన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు సదరం క్యాంపు

# సేవలు మెరుగుపర్చాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, ప్రభాతవార్త**

దివ్యాంగులు ఇబ్బందులు పడకుండా సదరం క్యాంపుల సేవలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ చాంబర్‌లో సదరం క్యాంపుల నిర్వహణపై వైద్యులతో, అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సదరం క్యాంపులు ఇకపై ప్రణాళికా బద్దంగా జరగాలన్నారు. సేవలను మరింత విస్తృతపరిచి మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటూ ప్రతి స్లాటును నమోదు చేయాలన్నారు. మీసేవా కేంద్రాలకు వచ్చే ధరఖాస్తులను దృష్టిలో పెట్టుకొని అధికారులు సదరం సేవలు సులభతరం చేయాలన్నారు. గతంలో మంజూరు చేసిన సదరం ధ్రువీకరణ పత్రాల రెన్యువల్ వేగవంతం చేయాలన్నారు. దివ్యాంగులు ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, ప్రభుత్వాసుపత్రి పర్యవేక్షకులు డా॥ వెంకటరాములు, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రామప్పలో పొంచి ఉన్న ప్రమాదం

## కట్టకు వెళ్లే మార్గంలో తెగిన రోడ్డు

## మరమ్మతులు చేయకుంటే ప్రాణాలకు ముప్పు

**వెంకటాపూర్, నవంబర్ 2, ప్రభాతవార్త :**



యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం నుండి రామప్ప సరస్సుకు వెళ్లే రోడ్డు రెండు చోట్ల ధ్వంసమై ప్రమాదభరితంగా మారింది. అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయకుంటే ప్రమాదం జరిగి పర్యాటకుల ప్రాణాలకు ముప్పు తప్పదు. పాలంపేట ఆర్చ్ నుండి రామప్ప దేవాలయం, రామప్ప సరస్సుకు వెళ్లే రోడ్డు గత ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు కావస్తుంది. ప్రధాన రోడ్డుకిరువైపుల గ్రావెల్ పోసినప్పటికీ వర్షాలు కురిసినప్పుడు రామప్ప కట్టకు ఆనుకొని ఉన్న గుట్ట నుండి వచ్చే వరద నీరు రోడ్డు పై నుండి వెళ్లడంతో రోడ్డు ఒక ప్రక్కన ఉన్న సైడ్ బర్మ్‌తో పాటు బీటీ రోడ్డు కొంతమేరకు తెగిపోయింది. అలాగే కట్ట ఎక్కుతున్న క్రమంలో ఎడమ వైపు కూడా సైడ్ బర్మ్ సరిగా లేకపోవడంతో ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంది. నిత్యం వేలాది మంది వివిధ రకాల వాహనాలలో రామప్ప దేవాలయానికి వచ్చి రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని రామప్ప సరస్సు అందాలు చూసేందుకు కట్టపైకి వెళతారు. కట్టపైకి వెళ్లే చోట మూల మలుపు వద్ద రోడ్డు ధ్వంసం కావడం జరిగింది. వాహనచోదకులు ఏ మాత్రం అజాగ్రతగా ఉన్న వాహనాలు అదుపు తప్పి ప్రక్కనే ఉన్న రామప్ప ప్రధానకాలువలో పడిపోయే ప్రమాదం ఉంది. సంబంధిత అధికారులు ఇప్పటికైనా రోడ్డును మరమ్మతు చేయాలని లేనట్లయితే ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే పరిస్థితి నెలకొందని పలువురు పేర్కొంటున్నారు.

# ఆ ప్లాట్లను కొనవద్దు

## మున్సిపల్ కమీషనర్ శేషంజన్‌స్వామి



**పరకాల, నవంబర్ 2, ప్రభాతవార్త**

పరకాల పురపాలక పరిధిలో నాలుగు ప్రధాన రహదారుల్లో అనుమతి లేకుండా అక్రమ ప్లాట్ల విక్రయాలు జరుగుతున్నాయని ఆ ప్లాట్లను కొనవద్దని మున్సిపల్ కమీషనర్ శేషాంజన్‌స్వామి హెచ్చరించారు. హనుమకొండ, భూపాలపల్లి, హుజురాబాద్, అంబాల రూట్లలో అక్రమంగా ప్లాట్ల విక్రయాలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆ వెంచర్లలో సైడ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు వేసి మార్గం కల్పించిన ప్లాట్లను మాత్రమే ఖరీదు చేయాలని సూచించారు. తొందరపడి కొనుగోలు చేసి నష్టపోకూడదని తెలిపారు. అలాగే ఇంటి నెంబర్ల కోసం రిజిస్ట్రేషన్ పత్రాలతో పాటు యజమాని ఆధార్‌కార్డు తీసుకువచ్చి కార్యాలయంలో గాని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కమీషనర్ చెప్పారు.